ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Phone: Editorial—70003
Office—Three Lines—72126

Reg H. 309.

ఉదయం **

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి చందా రేట్లు

| | స్థానిక ఏజంటు ద్వారా | పోస్టు ద్వారా | విమానం ద్వారా |
|---|---|---|---|
| ఒక నెలకు | 3—75 | 4—35 | 4—90 |
| మూడు నెలలకు | 11—00 | 13—00 | 14—50 |
| అర్ధ సంవత్సరానికి | 21—50 | 26—50 | 28—50 |
| సంవత్సరానికి | 42—00 | 50—00 | 56—00 |

వివరాలకు : సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్, (ఆం.ప్ర.)

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111929

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
క్లాసిఫైడ్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి 3—00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు .. 2—00
కంపెనీ టెండర్లు, కోర్టునోటీసులు, .. 4—00
కంపెనీ అర్థశాస్త్రపన్యాసాలు (సర్ ఛార్జి అదనం)
వివరాలకు అడ్వర్ టైజ్ మెంట్ మేనేజర్ "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

సంపుటి 8 : సంచిక 189 * సికిందరాబాద్ 13—4—1968 శనివారం * 4 పేజీలు : 12 పైసలు

# సర్వత్రా మద్యనిషేధం అమలుకై ప్రజాభిప్రాయ సమీకరణ

## అఖిలభారత సదస్సులో పలువురు ప్రముఖుల సూచన

### ఎన్ని చిక్కులెదురైనా మద్రాసు ప్రభుత్వ వైఖరి మారదని అన్నాదురై స్పష్టీకరణ

మద్రాసు ఏప్రిల్ 12 (యు ఎన్ ఐ పి. టి ఐ) సంపూర్ణ మద్యనిషేధానికి అనుకూలంగా దేశవ్యాప్తంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని నేడు ఇక్కడ నాలుగవ అఖిల భారత మద్యనిషేధ సదస్సు తొలి రోజు సమావేశంలో వక్తలు గట్టిగా వాదించారు.

మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సుకు దేశంలో వివిధ ప్రాంతాల నుండి 1000 మందికిపైగా డెలిగేట్లు హాజరైనారు.

సదస్సుకు అధ్యక్షత వహించిన కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ తమ ప్రసంగంలో గాంధీజీ శతజయంతుత్సవాలకు పూర్వం దేశమంతటా సంపూర్ణ మద్యనిషేధం ప్రవేశ పెట్టాలని కోరారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై సదస్సును ప్రారంభిస్తూ ఎన్ని అవరోధాలు ఎదురైనప్పటికి డి. యం. కె. ప్రభుత్వం మద్యనిషేధ విధానానికి కట్టుబడి ఉంటుందని వక్కాణించారు.

మద్యనిషేధం వంటి సమస్యలను ... [illegible] ... ఉంచాలని కాంగ్రెస్ మాజీఅధ్యక్షుడు శ్రీ కామరాజ్ సూచించారు.

మహాసభ జయప్రదంగా జరగాలన్న ఆకాంక్ష వెలిబుచ్చుతూ రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్, ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ రాజగోపాలాచారి, కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. యం. ఎస్. నంబూద్రిపాద్ ఇతరులు సందేశాలు పంపారు.

మద్యనిషేధానికి వ్యతిరేకులైన వారు తమకు (మహిళలకు) కూడా వ్యతిరేకులనీ, అట్టివారికి తమఓట్లు లభించబోవని స్పష్టంగా ప్రకటించవలసినదిగా అఖిలభారత మద్యనిషేధ మండలి అధ్యక్షురాలు శ్రీమతి సుశీలా నయ్యర్ దేశంలోని మహిళలకు నేడు విజ్ఞప్తి చేసారు.

డాక్టర్ నయ్యర్ నేడు ఇక్కడ నాలుగవ అఖిల భారత మద్యనిషేధ సదస్సు అధ్యక్షోపన్యాసంలో హేతుబద్ధమైన కోర్కెను ప్రభుత్వం మన్నించడానికి సారా దుకాణాలవద్ద పికెటింగ్ జరపడమే సరైన మార్గమైనట్టయితే ఆ కార్యక్రమాన్ని చేపట్టడానికి మహిళలు సన్నద్ధంగా ఉండాలని చెప్పారు.

సామాన్య ప్రజానీకం సంక్షేమం దృష్ట్యా సాధ్యమైనంత త్వరలో అధమపక్షం 1969 అక్టోబర్ 2వ తేదీనాటికి సంపూర్ణ మద్యనిషేధాన్ని ప్రవేశపెడతామని రాష్ట్ర ప్రభుత్వాలు అవంచితంగా ప్రకటించాలని ఆమె కోరారు. ఈ లోగా ప్రతినెలలో జీతాలరోజున మద్య విక్రయశాలలను మూసివేయాలని ప్రభుత్వం ఆదేశించాలనీ, మద్యపానానికి దాసులైపోయినట్టి కార్మికులవేతనాలను వారి భార్యలకు చెల్లించేవిధంగా ఏర్పాటు చేయాలని శ్రీమతి నయ్యర్ సూచించారు.

మద్యనిషేధాన్ని అమలుపరచడంలో అధికారులతో హృదయపూర్వకంగా సహకరించవలసినదిగా ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేసారు.

మద్యనిషేధాన్ని కొనసాగించడానికి మద్రాసుప్రభుత్వం అవలంభించిన దృఢ వైఖరిపట్ల ఆనందసూచకంగా ఈ సదస్సును మద్రాసులో నిర్వహిస్తున్నారని ఆమె చెప్పారు.

అఖిలభారత మద్యనిషేధ సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనను శ్రీ కామరాజ్ ప్రారంభిస్తూ మద్యపానంవల్ల కలిగే హానిగురించి ప్రజలలో తీవ్రంగా ప్రచారం జరగాలని సూచించారు. ప్రజాభిప్రాయమన్నది అండలేనిదే, ఎన్ని శాసనాలు చేసినా ప్రయోజనం ఉండదని అన్నారు.

మద్రాసు, గుజరాత్ రాష్ట్రాలలో మద్యనిషేధం విజయవంతమైనదనీ, మద్యనిషేధానికి అనుకూలంగా దృఢమైన ప్రజాభిప్రాయమే దీనికికారణమని శ్రీ కామరాజ్ అన్నారు మద్యనిషేధం రద్దువల్ల ప్రభుత్వాదాయం పెరుగుతుందన్న వాదంలో నిజంలేదనీ, మద్యనిషేధం అమలు జరిపినందువల్ల ప్రజలు వినోదకార్యక్రమాలపై ఎక్కువ ఖర్చు చేస్తారనీ, ఆ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుందని శ్రీ కామరాజ్ చెప్పారు.

మద్రాసు మేయర్ డాక్టర్ వానీ ముల్లాఖాన్ అతిథులకు, డెలిగేట్లకు స్వాగతంచెబుతూ, మద్యనిషేధం అమలులో ఉన్న ప్రాంతాలకు ఆనుకొనిఉన్న సరిహద్దు ప్రాంతంలోకూడా మద్యనిషేధం ప్రవేశపెట్టాలని కోరారు

మద్రాసు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, మహాసభల సందర్భంగా ప్రచురించిన సావనీర్ ను ఆవిష్కరించారు.

### ఆర్థిక సహాయానికి అన్నాదురై అభ్యర్థన

మద్యనిషేధాన్ని లక్ష్యశుద్ధితో అమలు జరుపుతున్నందుకై కేంద్రం ఉదారంగా గ్రాంటులు మంజూరు చేయాలని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నేడిక్కడ సూచించారు.

మద్యనిషేధం వల్ల రాష్ట్ర ప్రభుత్వాదాయానికి కలిగే నష్టాన్ని భర్తీ చేయవలసిందిగా తాను కోరడం లేదని

మిగతా 3వ పేజీలో)

## కింగ్ హంతకుని పేరు బయటపెట్టి తిరిగి ఉపసంహరణ

మియామి(ఫ్లోరిడా) ఏప్రిల్ 12 (ఎపి) డాక్టర్ లూథర్ కింగ్ హత్య కేసులో అనుమానితుని పేరును ఎఫ్ బి.ఐ బయటపెట్టి 4గంటల అనంతరందానిని ఉపసంహరించుకొంటూ, పొరపాటు జరిగినట్టు ప్రకటించింది.

గాల్ట్ అనే పేరుగల ఈ అనుమానితుని రూపురేఖల వర్ణన లోగడ మెంఫిస్ పోలీసులు హత్య జరిగిన వెంటనే ప్రకటించిన వ్యక్తి వర్ణనతో పోలి ఉన్నది.

అనుమానితుడు తెల్లని 'ముస్టాంగ్' కారు నడుపుతూ పోతున్నట్టుగా ఎఫ్.బి.ఐ పేర్కొన్నది. లోగడ మెంఫిస్ పోలీసులు కూడా ఇదే వివరాలు పేర్కొన్నారు.

శ్వేతజాతీయుడైన గాల్ట్ అనే అనుమానితునికి 37 సంవత్సరాలనీ, ఎత్తు 5 అడుగుల 11 అంగుళాలనీ, బరువు 175 పౌన్లనీ, కళ్ళు నీలిరంగు అనీ, జుట్టు గోధుమరంగు అనీ పోలీసు శాఖ బులెటిన్ లో ... [illegible] ... ప్రకటించారు. అయినా గాల్ట్ ... [illegible]

## అమెరికా అంతటా తిరిగి తీవ్రస్థితి

న్యూయార్క్, ఏప్రిల్ 11 (ఎపి) అమెరికాలోని 100 పట్టణాలలో నిన్న రాత్రి మళ్లీ వాతావరణం తీవ్రమైపోయింది. 9 మంది నీగ్రోలను కాల్చి చంపేశారు. నిన్న రాత్రివరకు మొత్తం 42 మంది హతులైనారు 4000 మంది కంటే ఎక్కువ మంది గాయపడ్డారు, 19000 మందికి పైగా అరెస్టు అయినారు.

## లూథర్ కింగ్ హత్యకు కుట్రజరిగిన సూచన

న్యూయార్క్. ఏప్రిల్ 12 (పి.టి.ఐ) డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ హత్య ఒకే వ్యక్తి దుష్కృత్యంగా చిత్రిస్తూ ప్రభుత్వాధికారులు ఎంతగా ప్రకటనలు చేస్తున్నా, ఆ సంఘటన వెనుక పెద్దకుట్ర ఉన్నదనే అనుమానం నానాటికి ప్రబలుతున్నది

హత్య జరిగిన మరునాటి రోజునే అది కేవలం ఒక వ్యక్తి చేసిన దుశ్చర్య అనీ కుట్రలేవీలేదనీ అమెరికా అటార్నీ జనరల్ రామ్సేక్లార్క్ ప్రకటించారు తరువాత ఆదివారంనాడు అదేవిషయాన్ని ఆయన ప్రకటించారన్నది గమనార్హం.

హత్య జరిగిన కొలది నిముషాలకే, పారిపోతున్న హంతకుని వెంటాడుతున్న పోలీసులకు పెడమార్గం పట్టించేందుకు పోలీసు వైర్లెస్ పేరిట ... [illegible] ... సంబంధం ఉన్నవారు మరికొందరున్నట్టు స్పష్టపడుతున్నది.

అదిగాక హత్యకు ఉపయోగించిన రైఫిల్, ఖాళీతూటాపెట్టెలు, సూట్ కేస్ వంటివన్ని హంతకుడు పదలివేయడంవల్ల అతడికి సంబంధించిన ఆచూకీ లెన్నో లభించాయిని పోలీసులు భావిస్తున్నట్టు కనిపిస్తున్నది కాని నిజానికవన్నీ దర్యాప్తును అయోమయ పరచటానికి ఉద్దేశించిన వివరాలుగా భావించటానికి కూడా ఆస్కారం ఉన్నవి.

డాక్టర్ కింగ్ హత్య దర్యాప్తును ఎఫ్.బి.ఐకి అప్పగించడం వల్ల, కూడా అనుమానాలు చెలరేగుతున్నాయి శ్వేతజాతి దురహంకార సంస్థలపై ఎఫ్ బి ఐ తగినంతగా నిఘా ఏర్పాటు చేయలేదని డాక్టర్ కింగ్ రెండేళ్ళ క్రితం విమర్శించారు. దానితో ఎఫ్.బి.ఐ అధికారి ఎడ్గార్ హూవర్ కు ఆగ్రహం వచ్చి డాక్టర్ కింగ్ అబద్ధాలు ఆడుతున్నట్టు నిందించారు.

అదిగాక హంతకుడి రూపురేఖలు తెలిసాయనీ అతడి పేరు కూడా తెలిసిందనీ, త్వరలో అరెస్టు చేస్తామని అటార్నీ జనరల్ ప్రకటించి వారం గడచినా హంతకుడు ఇంతకాలం పట్టుబడలేదంటే ఆశ్చర్యకరమైన విషయం.

ఎ.పి. యీలా తెలుపుతున్నది.—

హత్యాస్థలంలో దొరికిన రెమింగ్టన్ రైఫిల్ హత్యకు ఉపయోగించారా లేదా అన్న విషయంలో ఎఫ్ బి ఐ మౌనం వహించింది

ఈ విషయంలో, జరిగిన పరీక్షల ఫలితాన్ని వెల్లడించడానికి అధికారులు నిరాకరిస్తున్నారు.

బర్మింగ్ హామ్ అలబామాలలోని తుపాకుల విక్రేతలను మె ఫిస్ లో దొరికిన తుపాకి అమ్మకం గురించి విచారించారా లేదా అనే విషయం లో కూడా అధికారులు మౌనం వహిస్తున్నారు

డాక్టర్ కింగ్ మృతదేహంలోనుండి తీసిన బులెట్ ఏ తుపాకినుండి కాల్చినదనే విషయం తెల్పడానికి వీలులేనంతగా దెబ్బతిన్నదని న్యూయార్క్ పోస్ట్ పత్రిక నిన్న ప్రకటించింది.

## నీగ్రో హక్కుల బిల్లుకు జాన్సన్ ఆమోదం

వాషింగ్టన్, ఏప్రిల్ 12 (ఎ.పి) గృహవసతి విషయంలో జాతి విచక్షణను తొలగించడానికి ఉద్దేశించిన పౌర హక్కుల కొత్త బిలుకు అధ్యక్షుడు జాన్సన్ ఆమోదముద్ర నిన్న రాత్రి లభించింది.

## న్యూజిలాండ్ సాగర యాత్రికునికి భారతీయ నౌక జలగంగ ప్రాణభిక్ష

బొంబాయి, ఏప్రిల్ 12

భారతీయ నౌక "జలగంగ" ప్రాణ ప్రధానం చేసిన ఒక న్యూజిలాండ్ వాసి థామస్ కార్కిల్ నేడు బొంబాయి చేరుకొన్నారు.

థామస్ కార్కిల్ రెండేళ్ళక్రితం ఒక పడవమీద వెల్లింగ్టన్ నుండి రియోడిజెనిరియోకు ఒయల్దేరారు.

"బొంబాయిలో అడుగుపెట్టడంతో నా కు కొత్త జీవితం ప్రారంభం కాబోతున్నది" అని ఆయన పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ అన్నారు.

"బహుశా ఇంకా ఇలాంటి అమిత సాహసానుభవాలంటే నాకు ఇష్టం అని ఆయన అన్నారు,

జలగంగ సిబ్బందిని ఆయన ఎంతో ప్రశంసించారు ప్రత్యేకంగా సీమన్ నగిన్ భాయి, మాధవశాండెల్ తనను అతురాలా నిచ్చెనతోసహా పైకిలాగారని అతికష్టంమీద నిచ్చెన చివరను చేతులతో పట్టుకొనగలిగానని, ఎంత అలసిపోయానంటే నిచ్చెన పైకి ఎక్కడానికి కూడా చేతకాలేదని ఆయన అన్నారు

జలగంగ నన్ను చూడకుండా ఉంటే నేను మరణించే వాణ్నే అని థామస్ కార్కిల్ తన మెళ్లో ఉన్న క్రీస్తు శిలువను చూపించి నాకిదే రక్ష అన్నారు.

## ప్రస్తుత అణ్వాస్త్ర వ్యాప్తి నిరోధ ఒప్పందాన్ని అంగీకరించబోము

### ప్రధాని ఇందిరాగాంధీ స్పష్టీకరణ

విదేశాలు సహాయం చేసినా చేయకపోయినా అణ్వస్త్ర వ్యాప్తి నిరోధ ఒప్పందంపై ఇండియా సంతకం చేయబోదని ప్రధాని ఇందిరా గాంధీ నేడు ఇక్కడ పత్రికా గోష్ఠిలో అన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో ఈ ఒప్పందం ఇండియాకు అనుకూలంగా లేదని ఆమె అన్నారు.

ఒప్పందంపై సంతకంచేయవలసిందిగా ఏ దేశమూ ఇండియాను ఒత్తిడి చేయలేదని ప్రధాని స్పష్టం చేసారు.

### మిశ్రమ మంత్రివర్గాలపై ప్రధాని విమర్శ

హరిచంద్రపూర్ లో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ యు. పి. మిశ్రమ ప్రభుత్వం ప్రజల అవసరాలను తీర్చలేక పోయినదని ప్రధాని ఇందిరా గాంధీ అన్నారు. మిశ్రమ ప్రభుత్వ వైఫల్యానికి కారణం మంత్రివర్గంలో వివిధ పార్టీలకు విరుద్ధమైన విధానాలు సిద్ధాంతాలు ఉండటమే కారణమని ఆమె అన్నారు అట్టి పార్టీలతో ఏర్పడిన మిశ్రమ ప్రభుత్వం ప్రజావసరాలను తీర్చలేక పోవడం ... [illegible] ... క్రమాన్ని రూపొందించలేకపోయినదని ఆమె విమర్శించారు.

### జనుము ఉత్పత్తి 19 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (యు.ఎన్.ఐ) 1967—68 సంవత్సరంలో దేశంలో 68,70,000 బేళ్ళ జనుము పండినదనీ, క్రితం ఏడాదికన్న ఉత్పత్తి 18—9 శాతం పెరిగినదని ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖలో గణాంక వివరాల శాఖ తయారు చేసిన అంచనాలను బట్టి తెలుస్తున్నది.

### ఆల్కహాల్ ధర హెచ్చింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

ఆల్కహాల్ ధరను తాత్కాలికప్రాతిపదికపై కిలో లీటరుకు 26 రూపాయల వంతున పెంచడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినది.

### నేడే అర్ధకుంభమేలా

హరిద్వార్, ఏప్రిల్ 12 (పి. టి. ఐ.) రేపు అర్ధకుంభమేలా (ఈనెల 13వ తేదీన) జరగనున్నందున హరిద్వార్ హృషీకేష్ పట్టణాలు జనంతో కిటకిటలాడి పోతున్నాయి.

పంజాబ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ ప్రాంతాల నుండి సుమారు నాలుగు లక్షలమంది వచ్చారు మరో నాలుగు లక్షలమంది రావచ్చు.ఈ మేలా ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు ఖర్చుచేసినది.

పూరీపీఠాధిపతి జగద్గురు శంకరాచార్య ఉత్తర ప్రదేశ్ గవర్నర్ గోపాలరెడ్డి, అమెరికా రాయబారి భార్య, ఉత్తరప్రదేశ్ స్పీకర్ జగదీశ్ శరణ్ అగర్వాల్, కౌన్సిల్ చైర్మన్ శ్రీ దర్బారిలాల్ శర్మ, శ్రీమతి లలితాశాస్త్రి ఆదిగాగల ప్రముఖులు ఈమేలా సందర్శనానికి వచ్చారు.

### పోలెండ్ అధ్యక్షుడుగా స్పైఖాల్ స్కీ ఎన్నిక

వార్సా, ఏప్రిల్ 12 (ఎ. ఎఫ్. పి.) మార్షల్ మరియన్ స్పైఖాల్ స్కీ పోలెండ్ అధ్యక్షుడు గామెల్కా స్థానే నిన్న ఎన్నికైనారు

ఆయన పేరును పోలెండ్ కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ ప్రతిపాదించింది

చెకోస్లవేకియాలలోవలె రాజకీయ సంస్కరణలను కోరేవర్గాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వర్గానికి విజయంగా స్పైఖాల్ స్కీ ఎన్నికను పరిగణించవలసి ఉన్నది.

## యు. పి. లో మధ్యాంతర ఎన్నికల అవకాశం

### గవర్నర్ సిఫార్సును కేంద్రం ఆమోదించే సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (పి టి.ఐ) ఉత్తరప్రదేశ్ అసెంబ్లీని రద్దు చేసి మధ్యాంతర ఎన్నికలు జరిపించాలని గవర్నరుచేసినసూచనను కేంద్రప్రభుత్వం ఆమోదించే సూచనలు కన్పిస్తున్నాయి,

యు, పి. గవర్నర్ డాక్టర్ బి. గోపాలరెడ్డి పంపిన నివేదిక నిన్న రాత్రే రాష్ట్రపతికి అందినది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, హోమ్ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నివేదికను చూశారు. నివేదిక అంశాలను గురించి వారు అనధికారికంగా చర్చలు కూడా జరిపారు

ప్రధాని ఇవాళ ఉదయమే బరేలీకి బయలేరవలసి ఉండడంవల్ల ఆమె ఈ విషయాన్ని గురించి తన ఇతర సహచరులతో చర్చించలేకపోయారు.

ఆమె ఆదివారం నాడు తిరిగి ఢిల్లీ చేరుకుంటారు.

హోమ్ మంత్రి శ్రీ చవాన్ కూడా రేపు ఖజురాహో వెడుతున్నారు.ఆయన కూడా ఇక్కడికి ఆదివారం సాయంత్రానికే చేరుతున్నారు.

కాంగ్రెసుగానీ, ఎస్. వి. డి. గాని ప్రభుత్వం ఏర్పాటుచేయగల పరిస్థితిలో లేదని గవర్నరు తన నివేదికలో పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

### బీహార్ అధ్యాపకుల సమ్మె విరమణ

పాట్నా, ఏప్రిల్ 14 (పి.టి.ఐ.) మార్చి 19వ తేదీనుండి సమ్మె చేస్తున్న సుమారు లక్షన్నర మంది బీహార్ ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి శ్రీ భోలా పశ్వాన్ శాస్త్రి హామీని పురస్కరించుకుని తమ సమ్మె విరమించారు.

ప్రైమరీ స్కూళ్ళనుండి కాలేజీల దాకా అన్ని విద్యా సంస్థలలో పనిచేసే సిబ్బంది ఈ సమ్మెలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంఘాల సమాఖ్య సంయుక్త కార్యాచరణ సంఘం నిన్న రాత్రి సమావేశమై ముఖ్యమంత్రి హామీ దృష్ట్యా సమ్మె విరమించాలని నిర్ణయించారు

కొఠారీ కమిషన్ సిఫార్సులను మూడు దశలలో జరపాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఈ సిఫార్సుల అమలువల్ల రాష్ట్రప్రభుత్వానికి ఐదు కోట్ల అదనపు ఖర్చవుతుంది.

### సహకార సంఘాల ఉద్యోగి సస్పెన్షన్

హైదరాబాద్, ఏప్రిల్ 12

గుంటూరు సర్కిల్ సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఎస్. వీరరాజును సస్పెండ్ చేసారు

క్రమశిక్షణ విషయాల ట్రిబ్యునల్ ఈ ఉద్యోగిపై అవినీతి ఆరోపణలను విచారించేటంత వరకు సస్పెన్షన్ ఉత్తర్వులు అమలులో ఉంటాయి.

అవినీతి నిరోధ సంస్థ ఈ కేసును దర్యాప్తు చేసినది.

### దక్షిణ వియత్నామ్ అమెరికా అధ్యక్షుల సమావేశం

వాషింగ్టన్, ఏప్రిల్ 12 (రాయిటర్) ప్రెసిడెంట్ జాన్సన్ దక్షిణకొరియా అధ్యక్షుడు చుంగ్ హీ పార్క్ వచ్చే బుధవారంనాడు హోనొలూలూలో సమావేశమై చర్చలు జరుపుతారని "వైట్ హౌస్" నేడు ప్రకటించినది.

### నాయక్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

బొంబాయి, ఏప్రిల్ 12 (పిటిఐ) మహారాష్ట్ర మంత్రివర్గంపై శాసనసభలో ప్రతిపక్షం ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం వీగిపోయినది.

తీర్మానానికి అనుకూలంగా 62 వోట్లు వ్యతిరేకంగా 117 వోట్లు లభించినవి.

## హనోయ్ ప్రతినిధితో ఉథాంట్ చర్చలు

పారిస్, ఏప్రిల్ 12 (రాయిటర్)

యూరప్ లో ఉత్తర వియత్నామ్ ముఖ్యప్రతినిధి శ్రీ మూమ్ ఖాన్ తో ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ ఉథాంట్ నేడు ఇక్కడ చర్చలు జరిపారు. చర్చలు దాదాపు అరగంటసేపు కొనసాగినవి.

చర్చలు చాలా మహాద్భావపూర్వకంగా జరిగినవని ఉథాంట్ అన్నారు. అయితే ఏ విషయం చర్చించినది ఆయన చెప్పలేదు.

అమెరికా, ఉత్తరవియత్నామ్ ప్రతినిధుల ప్రాథమిక చర్చలకు తుదకు పారిస్ నే ఎన్నుకోవడం సంభవమని ఇక్కడ ఫ్రెంచిఅధికారులు చెబుతున్నారు.

గత కొన్ని రోజులుగా పేర్కొంటున్న నగరాలలో ఏనగరం గురించీ కూడా ఉభయవర్గాలు అంగీకారానికి రాలేకపోయారు.

పారిస్, జెనీవా ఈరెండిటిలో చివరకు ఏదోఒక నగరాన్ని ఎన్నుకొనవలసి ఉంటుందని ఉథాంట్ నిన్న తక్సెంబర్గ్ లో అన్నారు.

జెనీవాతో ప్రమాదాల సంబంధాలు పెంపొందించుకొనడం తమకు కష్టంగా ఉన్నది. కాబట్టి ఉత్తరవియత్నామ్ జెనీవా ప్రతిపాదనను అంగీకరించడం లేదు.

వార్సాలో చర్చలు జరగాలన్న ప్రతిపాదనను అమెరికా నిరాకరించడం అనుచితమని ఉత్తర వియత్నామ్ విమర్శించినది

ఉత్తర వియత్నామ్ కోరికే ఎక్కువయినా, ఏ క్షణమయినా కలుసుకొని చర్చలు జరపడానికి అమెరికా ప్రతినిధులు సిద్ధంగా ఉన్నారని అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ లోగడ చేసిన ప్రకటనను గుర్తు చేసారు.

అమెరికా ఇప్పుడు ఈ విధంగా ఒక్కొక్కచోటును నిరాకరిస్తూపోవడం సమస్యను వానకెట్టే ప్రయత్నం చేయడానికేనని ఉత్తర వియత్నామ్ విమర్శించినది

## మితవాద కమ్యూనిస్టును అతివాదులు హత్య చేసిన సంఘటన

హైదరాబాద్, ఏప్రిల్ 12 (యు. ఎన్. ఐ)

కృష్ణాజిల్లా గోగినేనివారి పాలెంలో మితవాద కమ్యూనిస్టుపార్టీకి చెందిన సుబ్బారావుఅనేవ్యక్తిని అతివాదకమ్యూనిస్టులు నిన్న హత్యచేసారని ఇక్కడ పోలీసు ప్రధానకార్యాలయానికి నేడు సమాచారం అందినది

గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల నిర్వహణకై ఉభయ కమ్యూనిస్టు పార్టీలలోని హరిజనులమధ్య విభేదాలు ఏర్పడ్డాయనీ, అతివాద కమ్యూనిస్టులు ఏర్పాటు చేసిన ఉత్సవంలో మితవాద కమ్యూనిస్టులను పాల్గొననివ్వలేదని అధికారులు తెలియచేసారు. ఆ మీదట మితవాదులు పోటీగా ఏర్పాటు చేసిన భజనకు పరిసరగ్రామాల నుండి హరిజనులు వచ్చారు. దీనితో అతివాద కమ్యూనిస్టులు ఆగ్రహంచెంది, మరునాడు సుబ్బారావును పొలాల్లో అటకాయించి అతనిపై దౌర్జన్యం జరిపారు, గాయాలతో అతనిని బందరు ఆస్పత్రిలో చేర్చారు ఆతర్వాత అతడు మరణించాడని అధికార్లు తెలియచేస్తున్నది.

## బొగ్గుగని ప్రమాదంలో 14మంది కార్మికుల మృతి

### మరి 35 మందికి తీవ్రమైన గాయాలు

జబల్పూర్, ఏప్రిల్ 12 (యు ఎన్ ఐ) ఛత్తీసగఢ్ ప్రాంతంలోని చిరిమిరి బొగ్గుగనిలో నిన్న సంభవించిన ప్రమాదంలో 14 మంది కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరి 35 మంది తీవ్రంగా గాయపడినారు.

గనిలో నీరు నిండిపోయి పై భాగం విరిగిపడినది

రెండవ షిఫ్ట్ లో పని చేస్తున్న మరి 25 మంది కార్మికులు లోపల చిక్కుపడిపోయిఉండవచ్చని తెలుస్తున్నది

ప్రమాద సమయంలో మొత్తం 80 మంది కార్మికులు గనిలోపనిచేస్తున్నారు. గనిలోపల చిక్కుపడిన వారిని కాపాడే యత్నాలు ప్రారంభమైనాయి.

ఈ ప్రమాద కారణాలపై సమగ్రమైన దర్యాప్తు జరిపించవలసిందిగా మధ్యప్రదేశ్ గని కార్మికుల సంఘం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

### తీపికల్లు త్రాగిన ఆరుగురి మృతి

సేలం, ఏప్రిల్ 12

ఇక్కడికిసమీపంలోని ఒక గ్రామంలో రెండురోజులక్రితం తీపికల్లుత్రాగిన ఆరుగురు వ్యక్తులు మరణించారు.

### బ్రిటన్ లో ఉరేనియమ్ దొరికే అవకాశాలు

లండన్, ఏప్రిల్ 12

ఉరేనియమ్ దొరికే ప్రదేశాల కోసం యీ వేసవిలో బ్రిటన్ లో అన్వేషణ జరుగుతుంది.

బ్రిటన్ లో కొన్ని ప్రదేశాలలో ఈ అన్వేషణ జరిపే అధికారం బ్రిటిష్ అణుశక్తి సంస్థకు లభించినది ఇంకా విశదంగా అన్వేషణ జరపదగినంత ఎక్కువ ఉరేనియమ్ బ్రిటన్ లో దొరికే అవకాశమున్నది లేనిదీ నిర్ణయించడం యీ అన్వేషణ లక్ష్యం.

వివాహములకు
సరికొత్తసరుకు—కొత్తకొత్త డిజైన్లలో వచ్చింది
ట్వీడ్, టెరీన్, టెరివూల్, వులన్ సూటింగులు
దేశీయ-విదేశీయ
ఆర్. పెంటోజీ
పత్తర్ గట్టి, హైదరాబాద్, ఫోన్: 43769

(B.A.P.)

## పంచాంగం

శనివారం, ఏప్రిల్ 13

స్వస్తిశ్రీ చాంద్రమాన కీలక నామసంవత్సర చైత్ర పూర్ణిమ ఉదయం గం. 10–22 ని॥ల వరకు తదుపరి కృష్ణ పాడ్యమి చిత్త రాత్రి గం. 9–09ని॥ల వరకు తర్వాత స్వాతి. వర్జ్యం ఉదయం గం. 6–54 ని॥ల నుండి గం. 8–19ని॥ల వరకు. మరల రాత్రి గం. 2–02ని॥ల నుండి గం. 3–32 ని॥ల వరకు.

దినమంతయు సర్వసాధారణముగా శుభము.

ఉదయము ప్రయాణములు, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ క్రీడారంగ సంబంధ విషయములకూ, వ్యాపార సంబంధ విషయములకూ గృహావసరి యందు మార్పులకూ శుభము.

మధ్యాహ్న సాయంకాలం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నంములకూ, స్పెక్యులేషన్‌కూ బహిరంగ సభలకూ శుభము.

వ్యాపారంగం:– వెండిబంగారములు, స్టాకులు, షేర్లు ధర హెచ్చును. నూనె, నూనె గింజలు, ప్రత్తి, జనపనార యథాతథముగా నుండును.

# ఆంధ్రభూమి

**శనివారం, 13 ఏప్రిల్ 68**

*ఏలిక యాత్మబుద్ధి దన కింపక దోపని కార్యమాపునై*
*చాలఁ వివేకియైన ఘనుసన్నిధి మూహ యొనర్ప నేర్చినన్*
*కోలగ నెల్ల భంగులను కొం దగుమందు విఘాత దూరతన్*
*మాలిమిచేత నోడ ఖతనంబుగ దీరముచేరు చందమై*

—పంచతంత్రము (నారాయణ కవి)

## "ఆదిలోనే హంసపాదు"

వియత్నామ్ యుద్ధవిరమణకుదారితీసే సమాలోచనల స్థలనిర్ణయం వివాదంలో పడింది. హనోయ్ ప్రభుత్వం సూచిస్తున్న దేశాల రాజధానీనగరాలు అమెరికాప్రభుత్వానికి ఆమోదయోగ్యంగా లేవు. అదేరీతిలో, అమెరికా సూచిస్తున్న నగరాలు హనోయ్ ప్రభుత్వానికి నచ్చడంలేదు.

"ప్రథమ కబళే మక్షికాపాతం" అన్నట్లు- స్థల నిర్ణయం విషయంలోనే భిన్నాభిప్రాయాలు ఏర్పడినప్పుడు, తదనంతర తర్జనభర్జనలు ఏవిధంగా మెలికలుతిరుగుతాయో ఊహించుకోవచ్చును.

అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ దక్షిణ వియత్నామ్ యుద్ధాన్ని విరమించే నిర్ణయాన్ని తటిల్లతవలె హఠాత్తుగా ప్రకటించేసరికి, తక్కిన ప్రపంచదేశాలు తమ ఆలోచనలను విధానాలను, వ్యవధిలేనిఅవధానంవలె ఉన్నపాటున మార్చుకొనవలసిన యిరుకుస్థితిలో పడ్డాయి.

ఆగ్నేయాసియాలో దశకంఠుని కాష్ఠంవలె వియత్నామ్ యుద్ధం కొనసాగడం ఎవరికీ సమ్మతంకాదు. కాని, ఒక్కసారిగా జాన్సన్ "శాంతి బాంబు" పేల్చేసరికి, తదుపరి కార్యక్రమం ఒకరకంగా అయోమయంలో పడింది.

శాంతిచర్చల- సమావేశం ఎక్కడ జరగాలి? —అనేది ప్రతిష్ఠంభనగా రూపొందింది. ప్రెసిడెంట్ జాన్సన్ సంగ్రామ విజేతగా ప్రకటన చేయలేదు నిర్వీర్యుడై, నిరుత్సాహంతో— సంప్రదింపులకు అంగీకరించవలసి వచ్చింది

అందువల్ల, తాను నిర్దేశించినచోట సమాలోచనలు జరగాలని పట్టుబట్టే అవకాశం లేదు" హనాయ్ ప్రభుత్వానికి, అమెరికా ప్రభుత్వానికి సమ్మతమైనచోట సంప్రదింపులు జరగాలి. అస్త్రసన్యాసం చేసినది జాన్సన్‌గనుక, హనాయ్ ప్రభుత్వాధినేత హో-చి-మిన్ నిర్ణయానికి, సహజంగా అధిక ప్రాముఖ్యం వస్తుంది జాన్సన్ సూచనలను ఆయన అవలీలగా త్రోసిపుచ్చవచ్చు అమెరికా ప్రెసిడెంట్ చేయగలిగినదేమున్నది?

"ఉభయులకూ అంగీకృతమైన విదేశ రాజధాని" అని పేర్కొనడం కేవలం లాంఛనప్రాయం హనాయ్ ప్రభుత్వం నిర్ణయాన్ని జాన్సన్ అంగీకరించడం వినా, మరొకమార్గం లేదు. స్థలనిర్ణయంపైన అంగీకారం కుదరలేదుకనుక, తిరిగి యుద్ధాన్ని కొనసాగిస్తానని జాన్సన్ అనగల్గడం అసాధ్యం అట్టిదశ దాటిపోయింది ముందుకు సాగలేని, వెనుకకు తరలలేని త్రిశంకుస్థితిలోఉన్న జాన్సన్. ఇతరరాజ్యాల మధ్యవర్తిత్వం ద్వారా హనాయ్ ప్రభుత్వపు నిర్ణయాన్ని సడలించవచ్చునేమోగాని. తనంతట తానుగా చేయగలిగినది పూజ్యం.

ఒకప్రథమంలో మన, కేంద్ర రాజధాని ఢిల్లీ, ఇండోనీషియారాజధాని జకార్తా — రెండు నగరాలూ వినవచ్చాయి తెరవెనుక దౌత్యస్థాయిలో పరిశీలనలు కొంతవరకూ జరిగినదేమో యింతత్వరలో వెల్లడి కానేరదుగాని. "ఢిల్లీలో సమస్తమైన సదుపాయాలూ కల్పిస్తాము అవసరమైన సహకారాన్ని అందిస్తాము" — అంటూ మన కేంద్రప్రభుత్వం బహిరంగంగా తనకుతానై ప్రకటించింది అమెరికా, రష్యా, రాయబారులతో ముచ్చటించింది

ఉత్సాహం ఏకపక్షంగా చతికిలబడిందనిపిస్తుంది అటు హనాయ్‌నుండిగాని, యిటు అమెరికానుండిగాని ప్రతిస్పందన రాలేదు. మన కేంద్రప్రభుత్వపు పాలపొంగు ఉత్సాహంతో జకార్తా ప్రభుత్వ ప్రవర్తనను పోల్చిచూస్తే స్పష్టంగా ఒక అంశం గోచరిస్తుంది. జకార్తా నిగ్రహంతో వ్యవహరించింది ఉభయదేశాలూ కోరినప్పుడు ఆతిథ్యం యివ్వడానికి జకార్తా సంసిద్ధంగా ఉన్నది ఆ విషయం ఉభయపార్టీలకూ తెలుసు వాళ్ల ఆలోచనలు ఏవిధంగా ఉన్నవో, ఆంతరంగిక ఉద్దేశాలేమిటో, వ్యక్తంకాకమునుపే దుందుడుకు దేనికి? అందువల్ల నిరీక్షించి చూసింది

కంబోడియా రాజధానిలో సంప్రదింపులు ఏర్పాటు చేయాలన్న అమెరికా సూచనను హనాయ్ తిరస్కరించింది తాజా వార్తల ప్రకారం, పోలెండు రాజధాని వార్సా నగరంలో సంప్రదింపులు జరగాలని హనాయ్ నిర్ణయించినట్లు మాస్కో వార్తాసంస్థ కథనం.

స్థలనిర్ణయమే యింత క్లిష్ట సమస్యగా పరిణమించింది "ఆదిలోనే హంసపాదు" తదుపరి తతంగం ఎన్ని భంగిమలు చాలుస్తుందోగాని, రసవత్తరంగా ఉంటుందనడం నిస్సందేహం.

# గోదావరి నదిపై రైలు-రోడ్డు బ్రిడ్జి నిర్మాణం

రాజమండ్రి వద్ద గోదావరినదిపై ఒక క్రొత్తవంతెన నిర్మించబడుతూంది. మద్రాసు, కలకత్తాలను కలిపే తూర్పు రైలు మార్గాన్ని జంటమార్గంగా మార్చే సందర్భంలో రెండవ రైలు మార్గం, మరొక అంతస్తులో రెండు వరుసలుగల రోడ్డు (యిరువైపులా కాలిబాటలతో సహా) యీ వంతెనమీద వుంటాయి. దేశంలోని నదులన్నింటిలోను బలవంతమైన గోదావరినది ద్వారా సెకండుకు 30లక్షల ఘనపుటడుగుల నీరు ప్రవహిస్తుంది. రాజమండ్రి వద్ద యీ నది సుమారు రెండుమైళ్ళ వెడల్పువుంది. క్రొత్తగా నిర్మించేవంతెన మొత్తం 9894అడుగుల పొడవు కలిగివుండి ఆసియా ఖండంలోకెల్లా అత్యంత పొడవైన రైలు-రోడ్డువంతెనగా రూపొందుతుంది.

ప్రముఖ వివరాలు:

వంతెన యొక్క ప్రముఖ వివరాలు కొన్ని క్రింద పేర్కొనబడ్డాయి

వంతెన ఆర్చీలు:- మూడు వందల అడుగుల ఆర్చీలు 27, నూట యాభై అడుగుల ఆర్చీలు 7 యీ వంతెనలో వుంటాయి. ఇందులో 150 అడుగుల ఆర్చీలు 6 రాజమండ్రి కొసవంపులో వుంటాయి. ఇప్పుడున్న వంతెన 150 అడుగుల ఆర్చీలు 56, భూమిపై వున్న 40 అడుగుల ఆర్చీలతో మొత్తం 6096 అడుగుల పొడవు

వంతెన స్థలం: ప్రస్తుతపు వంతెనకు దిగువగా 3500 అడుగుల దూరంలో క్రొత్త వంతెన వుంది. ప్రస్తుత వంతెన పునాదులకు సిమ్మాత్రం దెబ్బ తగలకుండా వుండేట్లుగాను, రాజమండ్రి పూరిలో దగ్గరగా నిర్మాణాలు చేయబడిన నివాస ప్రాంతం తప్పుకుని క్రొత్త వంతెనకు వేరే మార్గం వేయబడింది.

పునాదులు, క్రింది నిర్మాణాలు:– స్తంభాల పునాదులు జంట "డి" ఆకారాలవలె వుండి 41 అడుగుల పొడవు, 28అడుగుల వెడల్పు కలిగి ఉన్నాయి. రాజమండ్రి కొసనవున్న మూడుస్తంభాల పునాదులు మాత్రం గుండ్రంగా 32అడుగుల వ్యాసంతో ఉన్నాయి. పునాదులు నీటిమట్టానికి 100 అడుగుల లోతువరకు త్రవ్వబడి పెద్దవరదలు వచ్చినప్పుడు కూడా తట్టుకు నేటట్లు నిర్మించబడ్డాయి

ముప్పై అడుగుల యెత్తువున్న ఒక్కొక్క స్తంభం 28 అడుగుల దూరములోవున్న 14 అడుగుల వ్యాసపు స్థూపాలజంటమీద కాంక్రీటుదిమ్మపైగా వంతెనపై నిర్మాణంఆధారపడిఉంటుంది.

వంతెనపై నిర్మాణం:- సుమారు 16,500 టన్నుల ఉక్కుదూలాలతో చేయబడిన పై నిర్మాణంలో 9,800 టన్నుల ఉక్కుదూలాలు ప్రత్యేక హైటెన్సైల్ తరగతికి చెందినవి. దూలాల యెత్తు 40 అడుగులు రైలుమార్గం క్రింది అంతస్తులోను రోడ్డు పైఅంతస్తులోనుఉంటాయి.

రూపకల్పన వివరాలు:- వంతెన క్రింది అంతస్తులో 5 అడుగుల 6 అంగుళాల వెడల్పు రైలుమార్గాన్ని (ప్రధాన మార్గ ప్రమాణం కలది) పై అంతస్తులో భారతరోడ్డు కాంగ్రెసు భారీ ప్రమాణాల ప్రకారం 'ఏ' తరగతి వాహనాలు వెళ్ళేటందుకు వీలయే రెండు దారులతోగాని, 'బిబి' తరగతి వాహనాలు వెళ్ళేందుకు వీలయే ఒక్కదారితోగానివున్న 24 అడుగుల 7 1/2 అంగుళాలవెడల్పురోడ్డు (యిరువైపులా 5 అడుగుల వెడల్పు కాలిబాటలు అదనంగా) మార్గాన్ని భరించేటందుకుగాను రూపకల్పన చేయబడింది.

వ్యయం వంతెన నిర్మాణానికి యే మొత్తం వ్యయం రూ. 10.5 కోట్లుగా అంచనా వేయబడింది. ఇందులో రోడ్డు అంతస్తుకు జరిగే వ్యయం క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భరించే వాటా రూ. 3.5 కోట్లు.

వంతెన నిర్మాణంలో వుపయోగించబడే సామగ్రి శ్రమలకు సంబంధించిన గణాంక వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి వీటిని బట్టి నిర్మాణ పథకం యొక్క భార, అంచనా వేయవచ్చు.

1. పునాదులకు, క్రింది నిర్మాణాలకు కావలసిన కాంక్రీటులో వుపయోగించిన మెట్లంగి 23 లక్షల ఘనపుటడుగులు.
2. సిమెంటు మొత్తం వ్యయం – 22,000 టన్నులు
3. పునాదులలోను, క్రింది నిర్మాణాలలోను వుపయోగించిన బలపరిచే ఉక్కు—2,500 టన్నులు.
4. పై నిర్మాణంలో వుపయోగించిన ఉక్కు—16,500 టన్నులు.
5. పని ముమ్మరంగా జరుగుతున్నప్పుడు నియోగించిన కార్మికుల గరిష్ఠ సంఖ్య.

నైపుణ్య కార్మికులు డ్రైవర్లు ఆర్టిజాన్లు సహా — 250
సాధారణ శ్రామికులు — 500

నిర్మాణ ప్రగతి:

వంతెన పునాదులపని 1964 నవంబరులో ప్రారంభమైంది. పునాదులకు గాను త్రవ్వవలసిన గోతులు మొత్తం 35 మొదటిమూడు పని రుతువులలోను, అనగా 1967అక్టోబర్ లో 35గోతులలో 27 గోతుల త్రవ్వకం, క్రిందినిర్మాణాలు సంపూర్తి చేయబడ్డాయి ఇవి కొవ్వూరు గట్టువైపు నది మధ్యగావున్న ద్వీపం మీద ఉన్నాయి. నీటిమధ్య గోతుల త్రవ్వకంలో 30 అడుగులలోతు వరకు ముందుగా కృత్రిమ ద్వీపాలను ఇసుక బస్తాలతో తయారుచేసి లోపలివైపు ఇసుకతో నింపడం జరిగింది. గోతులు 100 అడుగుల లోతువరకు ఇసుక బంకమట్టి, కంకర, సున్నపురాయి పొరల ద్వారా త్రవ్వబడ్డాయి. ఈ త్రవ్వకపు పనిలో కష్టమైన పొరలేదు. ఉన్నప్పుడు లోతుగా నీటిలో మునిగేవారి సహాయం,తీసుకోవడం జరిగింది. పెద్ద పెద్ద రాళ్ళు కలప దూలాలు మొదలైనవి త్రవ్వకానికి అడ్డు వచ్చినప్పుడు కూడా నీటిలోమునిగేవారి సహాయంతో వాటిని తొలగించవలసి వచ్చింది.

ప్రస్తుతం జరుగుతున్న పని:- రాజమండ్రి గట్టుకు దగ్గరలో వున్న లోతైన నీటిభాగంలో ఇంకా పని జరగవలసివుంది ఈ పని 1967నవంబరునుండి ప్రస్తుత పనిరుతువులో ప్రారంభించబడింది. ఈ రుతువులో సాంకేతిక సమస్యలనేకం యెదుర్కొనవలసి వచ్చింది, 40 అడుగుల లోతువున్న నీటిలోరాజమండ్రి గట్టుకు దగ్గరగా పని చేసినప్పుడు కృత్రిమ ఇసుకమేటలు లేక ద్వీపాలను తయారుచేసి వానిలో పునాదిపనినిచేయవలసి వచ్చింది. ఈ పనికిగాను కాకినాడ రేవు నుండి డ్రెడ్జిగను తేవలసివచ్చింది.

ఈ భాగంలో నదిగర్భంలో 40లేక 50అడుగులలోతున పునాది పనులను చేసిన సందర్భంలో పశ్చిమజర్మనీ నుండి ప్రత్యేకంగా రు 9 లక్షల వ్యయంతో దిగుమతి చేసుకున్న వాయు స్తంభన యంత్రాన్ని ఉపయోగించారు. మెత్తటి లాతి పొరలలో నుండి గోతుల త్రవ్వకంలో యీ యంత్రం ఉపయోగ పడింది గోతులమీదిభాగాన్ని వాయు స్తంభనచేసి ఉన్నత పీడనంతో వాయువును లోనికి పంపి కార్మికులు పనిచేసే క్రింది భాగంలో నీటిని లేకుండా చేసి పొడివాతావరణంలో వారు పనిచేయడానికి అవకాశాన్ని యీయంత్రం కల్పిస్తుంది దీనిలోనికి వెనుక గదుల ద్వారా దూరని కార్మికులు ఉన్నత పీడన పరిస్థితులలో 4 నుండి 6 గంటల వరకు మట్టి త్రవ్వకం చేయగలరు. త్రవ్వకం కూడా ఉన్నత పీడనను కొనసాగించడానికిగాను బయట నిమిషానికి 2000 ఘనపుటడుగుల పీడిత వాయువును తయారుచేసే యంత్రాలనుంచారు. లోపల పనిచేస్తున్న కార్మికులు బయటివారితో మాట్లాడేటందుకు లోపల దీపాలకొరకు, టెలిఫోను విద్యుత్ సరఫరాలు వుంటాయి. ఉన్నత పీడన పరిస్థితులలో పనిచేసే కార్మికులకు ఔషధ సహాయం యెల్లప్పుడు సిద్ధంగా వుంటుంది. ఈ విధమైన పనిలో 200మంది కార్మికులు ప్రస్తుతం నియోగించబడ్డారు. వీరిలో 100 మంది పంజాబీలున్నారు.

ఈ పని రుతువు అంతమయేలోగా పునాది, క్రింది నిర్మాణాల పనులు సంపూర్తి చేయవలసిన అవసరం దృష్ట్యా 24 గంటలు పని చురుకుగా సాగుతూంది రాత్రిపూట విద్యుద్దీపాలతో పని జరుగుతూంది.

పని సంపూర్తి చేయటానికి కార్యక్రమం.

1968 జూన్‌నాటికి యీపని రుతువు అంతములోపల [illegible] సంబంధించిన పనే బాకీవుంటుంది. ఇది 1968 నవంబరులో ప్రారంభించబడుతుంది. ఈలోగా కొవ్వూరు గట్టునుండి పై నిర్మాణంలోని భాగంగా ఉక్కు దూలాల అమర్పు ప్రారంభ మవుతుంది. రోడ్డు అంతస్తు నిర్మాణంతోసహా పూర్తి వంతెన 1971నాటికి సిద్ధమవుతుందని అంచనా.

## చంద్రలోకపు పల్లపు ప్రాంతాలలో వేడి ప్రదేశాలు

అమెరికన్ శాస్త్రజ్ఞుల వెల్లడి

వాషింగ్టన్, ఏప్రిల్ 12

చంద్రలోకపు పల్లపు ప్రాంతాలలో ఉష్ణప్రదేశాలు ఉన్నట్టుస్టాన్ఫర్డ్ యూనివర్సిటీ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అమెరికన్ వ్యోమగాములు చంద్రగోళం మీద దిగాలనుకుంటున్న ప్రాంతాలలో కూడా ఇటువంటి ఉష్ణ ప్రదేశాలు ఉన్నట్టు ఈ అమెరికన్ శాస్త్రజ్ఞులు గమనించారు.

అయితే వీటివల్ల వ్యోమగాములకు ఎటువంటి ప్రమాదమూ లేదంటున్నారు.

ఈ ఉష్ణప్రదేశాలు మేరియా (సెట్ట మైదానప్రాంతం)లో ఉన్నాయనీ,వారూ చంద్రగోళపు అంతర్భాగంలో నుంచి అగ్నిజ్వాలంపైకి ఉబికి రావటంవల్ల ఇవి ఏర్పడి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులుఅంటున్నారు.

అమెరికన్ భూభౌతికవిజ్ఞాన శాస్త్రజ్ఞుల సంఘం వార్షిక సమావేశంలో ఈ విషయాలనువెల్లడించిన స్టాన్ఫర్డ్ శాస్త్రజ్ఞుల బృందానికి డాక్టర్ ఏ. ఎం. పీటర్సన్ నాయకత్వం వహించారు

చంద్రునికి దగ్గరలో ప్రదక్షిణలు చేస్తున్న అమెరికన్ ఎక్స్‌ప్లోరర్ –35ఉపగ్రహాల నుంచి రేడియో సంకేతాలను స్టాన్‌ఫర్డ్‌లోని భూరి టెలిస్కోపు యంత్రానికి ప్రసరింపజేయటం ద్వారా వీరు ఈ "ఉష్ణ ప్రదేశాలను" కనుగొనగలిగారు. చంద్రగోళంమీది మేరియా మైదానంలో మిగతాచోట్లనుంచివచ్చిన సంకేతాలకంటె ఈ ఉష్ణప్రదేశాల నుంచి వచ్చిన విభాగాలు [illegible]

ఈ ఉష్ణప్రదేశాలలో ఉష్ణోగ్రత పరిసర ఉష్ణోగ్రత కంటె పది డిగ్రీలు హెచ్చుగా ఉన్నదని వీరు వాషింగ్టన్‌లో జరిగిన ఈ వార్షిక సమావేశంలో చెప్పారు.

1967జూలై 19న అమెరికా ప్రయోగించిన ఎక్స్‌ప్లోరర్ –35 ఉపగ్రహం చంద్రునిచుట్టు విస్తృత అండాకార కక్ష్యలో ప్రదక్షిణంచేస్తూ ఆ పరిసరఅంతరిక్షంలోగల పరిస్థితులను గురించి సమాచారం తెలుపుతున్నది. ఈఉపగ్రహం లో పదిరకాల శాస్త్రసమాచారాన్ని సేకరించే పరికరాలున్నాయి,

చంద్రగోళం చుట్టూ అయస్కాంత క్షేత్రం అంటూ ఏమీలేదనీ, భూమి చుట్టూవున్న వాన్ఎలెన్ రేడియేషన్ వలయం వంటిదేదీ చంద్రునిచుట్టూ లేదని ఇదివరలో ఈ ఉపగ్రహం నిరూపించింది.

దీనికి ఒక సంవత్సరము ముందు సోవియట్ యూనియన్ ప్రయోగించిన లూనా–10 ఉపగ్రహం తెలిపిన సమాచారం ఇందుకు భిన్నంగా ఉన్నది. చంద్రునిచుట్టూ అయస్కాంత క్షేత్రం ఉన్నదనీ, సౌరప్రజ్వలన వాయువులు చంద్రుని దాటి పోయేటప్పుడు దాని ఫలితంగా కొంతకల్లోలం ఏర్పడుతుందని దాఖలాలు ఉన్నట్టు సోవియట్ ఉపగ్రహం తెలిపింది.

ఎక్స్‌ప్లోరర్ –35 ప్రయోగ ముఖ్య నిర్వాహకుడు గొడార్డ్ స్పేస్ సెంటర్‌కి చెందిన డాక్టర్ నార్మన్ ఎఫ్. నెస్ ఈ ఉపగ్రహపు అనుభవాలను గురించి చెబుతూ, ఇది ఎనిమిది నెలలుగా పనిని చేస్తున్నప్పటికీ ఇంతవరకు చంద్రుని చుట్టూ అయస్కాంత క్షేత్రం ఉన్న జాడ ఎక్కడా కనిపించలేదు అన్నారు. సౌర ప్రజ్వలన వాయువులు ప్రశాంతంగా చంద్రుని దాటిపోతాయనిఆయన అన్నారు.

# జనవాణి

## హోటళ్ళలో ధరలు తగ్గించాలి

ఆర్యా!

మార్కెట్టులో ధరలు పెరిగినపుడు హోటల్ యజమానులు ధరలు పెంచడం సహజం, న్యాయముకూడా. కాని మార్కెట్టులో ధరలు తగ్గినపుడు తమ ధరలు తగ్గించకపోవడం అన్యాయం నేడు రేపు మార్కెట్టులో అన్నివస్తువుల ధరలు చాలవరకు తగ్గిపోయినవి. ముఖ్యంగా నిజామాబాద్‌లో హోటల్ వాళ్ళకు కావలసిన వస్తువులన్నీ చౌకధరలో సులభంగా లభించుచున్నవి. కాని హోటల్ యజమానులు తమ ధరలను హెచ్చిస్తున్నారేతప్ప తగ్గించడములేదు అందువలన బీద ప్రజానీకానికి తమ జీవనం గడపడందుర్లభమవుతుంది. హోటల్ యజమానులకు బియ్యం చౌకధరలో పుష్కలంగా లభించుచున్నప్పటికి వారు భోజనం రేటు 1–25 పైసలు మొదలు 1–50 పైసలవరకు వుంచినారు. ఇక టిఫిన్ వస్తువుల ధరలు మాత్రం చాలా మరీ విపరీతంగా యున్నవి.

కావున హోటల్ యజమానులు నేటి మార్కెట్ ధరలను దృష్టియందుంచుకొని వీలయినంతవరకు బీద తరగతి, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వుండేట్లు తమవస్తువుల ధరలనుమార్చి ఇటు ప్రజానీకానికి అటు వ్యాపార అభివృద్ధికి మేలు చేకూర్చగలరని హోటల్ యజమానుల సంఘాన్ని కోరుతున్నాను.

వి. కిషన్‌రావు
నిజామాబాద్

## కోఠీ బస్ స్టాండులో షెల్టర్ ఆవశ్యకత

ఆర్యా,

నగరంలోని కోఠీ ఆస్పత్రి ప్రక్కన ఏర్పాటు చేసిన బస్ స్టాపుల వద్ద బస్ షెల్టర్ లేనందువలన బస్‌ప్రయాణీకులు పెక్కు ఇబ్బందులకు గురి కావలసి వస్తుంది.

సికిందరాబాద్, మలక్‌పేట్, దిల్‌సుక్‌నగర్, సైదాబాద్, లామల్ గూడ, డి.ఎం.ఆర్ లాబ్స్‌కు వెళ్ళడానికి బస్సుల కోసము నిరీక్షించే ప్రయాణీకులు వేసవిలో పగటి వేళలో ఎండవేడిమి భరించలేక బాధ పడుతున్నారు అలాగే వర్ష కాలములో కూడ [illegible] పడవలసి వస్తుంది. ఇప్పుడు 10 గంటలకే ఎండ చాల తీవ్రంగా ఉంటుంది నీడలో నిలబడుదామంటే ఆ పరిసరాలలో చెట్లు ఉండవు ఒక బస్ షెల్టర్ వుంటే ఎంతో బాగుంటుంది కావున ఆర్.టి.సి. అధికారులు వెంటనే కోఠీ బస్‌స్టాండ్‌లో బస్ షెల్టర్లు నిర్మించగలరని ప్రార్థన.

అందేపాక నరహరి
సైదాబాద్

## హుజూరునగర్‌లో కాలేజీ ఆవశ్యకత

ఆర్యా,

ప్రతి సంవత్సరము హుజూర్‌నగర్ తాలూకాలోని 14 ఉన్నత పాఠశాలల నుండి సుమారు 800 మంది విద్యార్థులు హెచ్.యస్.సి. పరీక్షకు హాజరయి 400 మంది విద్యార్థులు పై చదువు కొరకు దూర ప్రాంతాలకు వెళ్ళి విద్యాభ్యసించవలసి వస్తుంది. 1968 విద్యా సంవత్సరమునుండి అదనముగా 6 ఉన్నత పాఠశాలలు ఏర్పడబోతున్నవి. సుమారొక సంవత్సరము నుండి హుజూర్‌నగరు తాలూకాలో కోదాడు నందు కాలేజి స్థాపనావసరము ప్రముఖులు, విద్యాభివృద్ధి కార్యకర్తలు గుర్తించి యున్నారు. 1966 అక్టోబరు యందు కోదాడు పంచాయితీ సమితిలోని ప్రముఖులు ఒక తీర్మానమును ప్రవేశపెట్టి ప్రభుత్వ దృష్టికి తెచ్చి యున్నారు. ఆనాటినుండి కాలేజి త్వరగా స్థాపించి దూర ప్రాంతాలలో మన విద్యార్థులు పడుబాధలను దూరము చేయాలనే తలంపు సర్వత్రా వ్యాపించింది. నానాటికి ఉన్నత పాఠశాలలో పెరుగుతున్న సంఖ్య ఈ సమస్యకు అధిక ప్రాముఖ్యత కల్పించినది.

హుజూర్‌నగరు తాలూకా ఆంధ్ర తెలంగాణాల మధ్య ఒక కీలకప్రాంతమేగాక నాగార్జునసాగరు ఆయకట్టు దృష్ట్యా యావదాంధ్ర దృష్టికి రానున్నది. అధికముగా ఉన్నత పాఠశాలలు కలిగియుండుటయేగాక ఈ తాలూకా అగ్రస్థానము వహించిన నల్లగొండ జిల్లాలో అన్ని రంగాల అభివృద్ధి కార్యక్రమాలకు పెట్టిన పేరుగా ఉండినదృష్ట్యాతో ముఖ్యమైన అభివృద్ధిని సాధించేందుకు అత్యవసరమైన కృషి జరుగుతూంది. కాలేజి లేకపోవుట ఒక ప్రధాన కొరత ఈ కొరతను దిద్ది, 1968 విద్యాసంవత్సరమును నుండే కాలేజీని స్థాపించుటకు మన తాలూకాలోని ప్రముఖులు, రెండు మాసములుగా ప్రభుత్వస్థాయిలో కృషిసలుపుచున్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రిగారి దృష్టికి ఈ సమస్యను తెచ్చినప్పుడు 5 లక్షల రూపాయల విరాళము సేకరిస్తే కాలేజి స్థాపన సాధ్యమవుతుందని వివరించారు. జూన్ 15వ తేదీ నాటికి ఈ విరాళము సేకరిస్తే జులై మాసము నుండి కాలేజి స్థాపన నిశ్చయమవుతుంది.

అనేక రంగాలలో అసమానమైన అభివృద్ధిని సాధించి పేరు కెక్కిన హుజూర్‌నగర్ తాలూకాకు ఈ సమస్య యేమంత కష్టమయినది కాదు. కాలేజి స్థాపన మన ప్రముఖుల, విద్యాభిమానుల, కార్యకర్తల కీర్తిప్రతిష్టలకు శాశ్వత చిహ్నము. రాజకీయ విభేదాలు విస్మరించి కృషి సలుపుట తాలూకా ప్రజలందరివిధి.వెంటనే కార్యోన్ముఖులు కావలసిన అవసరము ఎంతైనా కలదు. కావున తాలూకాలోని సమితి సభ్యులు ప్రముఖులు, విద్యాభిమానులు, అభివృద్ధి కార్యకర్తలు ఇదే మా ఆహ్వానముగా పరిగణించి, ఈ సమావేశమునందు పాల్గొని భవిష్యత్ కార్యక్రమ నిర్ణయమందు తోడ్పడి చేయూత నివ్వ గలందులకు మనవి చేయుచున్నాము.

జి. ఎస్. రెడ్డి
లోక్‌సభ సభ్యులు
ఎ. వాసుదేవరావు
శాసన సభ్యులు
ఆర్. విశ్వనాథం
హుజూరునగరు సమితి అధ్యక్షులు
కె. జితేంద్రరెడ్డి
కోదాడు పంచాయతీ సమితి అధ్యక్షులు

## ఉస్మానియా ఎం.ఓ.ఎల్ పరీక్షల తేదీ

ఆర్యా,

ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు నిర్వహిస్తున్న భాషా పరీక్షలలోని ఎం. ఓ. ఎల్. పరీక్షలు17 జూన్ నాడు జరుపుదురని తెలిసింది. దానిలో పాల్గొనువారు చాలామట్టుకు ఉపాధ్యాయులే. వారి కాదినమే వేసవి సెలవులు ముగిసి బడితెరిచే రోజు సెలవులు చిక్కటం చాలా కష్టంగాఉంటుంది. ఈ సంవత్సరం పరీక్షా ఫీజు మధికముగుటతో పాటు ఈ పరీక్షా తేదీ మరోనష్టముగా ఉపాధ్యాయులను బాధించుచున్నది.

విశ్వవిద్యాలయాధికారులు ఈ మధ్య ఎం.ఎ. పరీక్ష తేదీని మార్చి అభ్యర్థులకు లాభం కలిగించారు. అట్లానే ఈ ఎం.ఓ.ఎల్ పరీక్షలను 17 జూన్ నాడుకాక 19 జూన్‌పైనైనా కాలేజీ 17జూన్‌లోపలనైనా మునీయునట్లుగా నైనా నిర్ణయించి ఉపాధ్యాయులకు లాభం కూర్చగలరని విద్యాలయాధికారులను ప్రార్థిస్తున్నాను.

చౌదూరి గోపాలరావు
పకీరయ్య
గద్వాల

## ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలు

ఆర్యా,

రాబోవు విద్యా సంవత్సరములో అనగా జూన్ నెలలో ప్రైవేటు ప్రాథమిక విద్యార్థులు 6వ తరగతిలో చేరుటకు ప్రవేశపరీక్షలు జరుగును. 6వ తరగతి విద్యార్థులకు తెలుగు ఇంగ్లీషు సోషల్ స్టడీస్ (సైన్సు) లెక్కలుకాక హిందీని కూడా ప్రవేశపెట్టారు 10, 11 సంవత్సరముల వయస్సుగల బాలబాలికలకు ఈసిలబస్సు తలకుమించిన బరువై వె,దానితోడుమూలిగేనక్కపై తాటికాయపడిన చందముగా హిందీని కూడా చేర్చారు. ఉపాధ్య పుస్తకములతోనే విద్యార్థులు సతమతమవుతున్నారు.

ఈహిందీ ప్రత్యేకభాషను పసివయస్సు లేతమనస్సుగల బాలబాలికలు నేర్చుకొనుట చాలా కష్టతరముగా యుంది.

గాన 6వ తరగతి ప్రవేశపరీక్షలలో హిందీ పరీక్షను మినహాయించి, ఆయా విద్యార్థులకు మేలు చేకూర్చవలసినదిగా ప్రభుత్వమునకువిద్యామంత్రికి, విద్యాధికారులకు మనవి చేయుచున్నాను. తక్షణం ఒక ఆర్డరునుకూడా జారీ చేయవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాను.

యద్దనపూడి లక్ష్మీనరసింహారావు
(శ్రీకటకి)
ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు ఉపాధ్యాయ సంఘం
విజయవాడ

## వరంగల్‌లో మరి 6 విషయాలలో విద్యాబోధన

వరంగల్, ఏప్రిల్ 11

వచ్చే విద్యాసంవత్సరంనుండి వరంగల్‌లోని పోస్టుగ్రాడ్యుయేట్ విద్యాకేంద్రంలో మరి 6 విషయాలబోధన [illegible] ప్రకటించారు.

ప్రస్తుతం ఇంగ్లీషు గణితం, రసాయనిక శాస్త్రం బోధిస్తున్నారు, ఇక ముందు భౌతికశాస్త్రం, జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం, వాణిజ్యశాస్త్రం, పౌరపరిపాలన, రాజనీతిశాస్త్రం బోధనకు కూడా అవకాశం కల్పిస్తున్నారు.

# ద్రవ్యోల్బణానికి గుప్త ధనమే కారణం

## మంత్రి రఘునాథరెడ్డి వివరణ

గుంటూరు, ఏప్రిల్ 12

దేశంలో గుప్తధనం పెరుగుదల, ఆర్థిక రంగంలో అస్థిమిత వాతావరణకి కారణమవుతున్నదని ఇది దేశఆర్థిక స్థాయి పెరుగుదలకు ఆటంకంగా ఉంటున్నదని కేంద్ర పారిశ్రామిక అభివృద్ధిశాఖ ఉపమంత్రి శ్రీ రఘునాథరెడ్డి అన్నారు

చిన్నపరిశ్రమలసమాఖ్యవారేర్పాటు చేసిన సభలో ఆటీవల ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

శ్రీ అల్లూరు జాలయ్య అధ్యక్షత వహించారు. చిన్నపరిశ్రమ లెదుర్కొంటున్న సమస్యలను గూర్చి సమాఖ్య వారు మంత్రికి వివరించారు

మంత్రి రఘునాథరెడ్డి ప్రసంగిస్తూ చిన్నపరిశ్రమలను అత్యధికంగా ప్రోత్సహిస్తూ నిరుద్యోగసమస్యను కొంతవరకు [illegible] ప్రశంసించారు

ప్రభుత్వం పరిశ్రమాభివృద్ధికి ఆర్థిక సహాయం చేయడమనేది ఆర్థిక వనరులకు సంబంధించిన అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందని ప్రభుత్వానికి ప్రధానమైన ఆదాయం పన్నులేనని వానికైనా ఒక పరిమితి అంటూ ఉటుందని ఆయన అన్నారు.

ఒక వైపు ఆర్థిక మాంద్య, వేరొకవైపు ద్రవ్యోల్బణం ఈ అంశం ఈ నాటి భారతదేశ ఆర్థిక వ్యవస్థలో గమనార్హమైన ప్రత్యేకత అన్నారు.

మానవ జీవితపు విలువలు ఈ నాడు భ్రష్టమైపోయిన కారణాన ప్రపంచంలో భద్రత, శాంతి లోపించినవనీ, ఇంతకన్న దుర్గతి దుస్థితి వేరే ఉండబోదనీ, మంత్రి విచారాన్ని వ్యక్తంచేశారు. దేశానికి సమర్థవంతమైన, చైతన్యవంతమైన నాయకత్వమున్నచోట మానవ విలువలకు రక్షణ ఉంటుందని అన్నారు.' మంత్రి కేంద్రంలో శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వం, మన రాష్ట్రంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వం గణనీయమైనట్టి వనీ, ప్రజాస్వామ్యంలో,సోషలిజంలోనమ్మకమున్న ప్రతివారు శాంతి భద్రతలకోసం కృషి చేయాలని మంత్రి అన్నారు.

శ్రీ గుర్నాథం వందనసమర్పణ చేశారు.

## నగరంలో పి. ఎస్. జి. విక్రయశాల ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 12

కోయంబత్తూరులోని పి.ఎస్.జి. పారిశ్రామికసంస్థ తాలూకు విక్రయశాలను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ సైఫాబాద్‌లో కళాభవన్ సమీపంలో ప్రారంభించారు

పి.ఎస్.జి. సంస్థ యంత్రపరికరాలు, పంపులు ఉత్పత్తి చేస్తుంది. కొన్నేళ్ళక్రితం చేతిపని శిక్షణ కేంద్రంగా ఉన్న పి. యస్. జి. ఇప్పుడు భారీ పారిశ్రామిక సంస్థగా మారినది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పి. ఎస్. జి. శ్రమాభివృద్ధిపట్ల హర్షాన్ని ప్రకటిస్తూ రాష్ట్రంలో వ్యవసాయ, పారిశ్రామికాభివృద్ధికి పి. ఎస్. జి. తోడ్పడగలదన్న ఆశాభావాన్ని ప్రకటించారు.

ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించిన రెవెన్యూమంత్రి శ్రీ పి. వి. రాజు పి. ఎస్. జి. ని ప్రశంసించారు.

సేల్స్ మేనేజర్ శ్రీ ఆర్. కృష్ణస్వామి స్వాగతం చెప్పారు.

## పౌండు మారకంరేటు తగ్గింపువల్ల సత్ఫలితాలు

లండన్, ఏప్రిల్ 12

అర్థశాస్త్రజ్ఞునితిరి సాధించడానికి బ్రిటన్ అవిరళ కృషి చేస్తున్నది. పౌండు మారకం రేటుతగ్గింపు పద్ధతి నిజంగా సత్ఫలితాలినిస్తున్నది.

లండన్ ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్ అసోసియేషన్, సమావేశంలో బ్రిటన్ ఎగుమతి మండలి అధ్యక్షుడు సర్ డెరెక్ ప్రిట్‌చర్డ్ యీ సంగతి చెప్పారు. వాణిజ్యంలో యీ సంవత్సరం ఇంతవరకూ తగుదల కనిపించినప్పటికీ పరిస్థితి మెరుగుపడడం ప్రారంభమైనది. అర్ –బి 211 విమానాలను నిర్మించి ఇవ్వవలసిందిగా రోల్స్‌రాయిస్ సంస్థకు ఇటీవల చాలా ఆర్డర్లు వచ్చినవి. బ్రిటిష్ మోటారుకార్లు విదేశాలకెక్కువగా ఎగుమతి అవుతున్నది. బ్రిటిష్ కమ్ప్యూటర్లు విదేశాలలో పరిమిగా అమ్మకమవుతున్నవి వీటి ఫలితాలు ఈ సంవత్సరాంతాన వాణిజ్యంలో కనిపించగలవి. పౌండు మారకం రేటును తగ్గించిన ఫలితంగా బ్రిటిష్ సరకులు విదేశాలలో పోటీకి నిలబడగలుగుతున్నవి.

ఎలెక్ట్రానిక్ సమూనాల రంగంలో బ్రహ్మాండమయిన విప్లవం రాబోతున్నదని ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు గ్రూప్ కెప్టెన్ ఎడ్వర్డ్ ఫెన్నెసీ అన్నారు. ఇప్పుడు లభించే అవకాశాలను బ్రిటిష్ వ్యాపారస్థులు సక్రమంగా, ప్రయోజనకరంగా ఉపయోగించుకుని సవాళ్ళను ఎదుర్కొనగలగాలని అన్నారు.

## నకిలీ మందులు అమ్మిన నేరంపై ఇద్దరికి జైలు శిక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12

వికారాబాద్‌లోని ఒక మెడికల్ స్టోర్స్ యజమానులు ఇద్దరికి కల్తీ మందులు, నకిలీ మందులు విక్రయించినందుకు,నిల్వచేసినందుకు ఒక సంవత్సరం జైలుశిక్ష, 25 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పుచెప్పారు, జరిమానా చెల్లించని పక్షంలో మరి రెండునెలలు జైలుశిక్ష అనుభవించాలని తీర్పు చెప్పారు.

## చంచల్‌గూడా మానవసేవా సమితి ఎన్నికలు

హైదరాబాద్, ఏప్రిల్ 12

చంచల్‌గూడాలోని మానవసేవా సమితి నూతన కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు. అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీ వి.వి. పాండురంగం, శ్రీ బి. జగయ్య, కార్యదర్శులు శ్రీ భాగ్యరెడ్డి శ్రీ బి. బాలకిషన్, కోశాధికారి శ్రీ యం. రాములు,

## ఉస్మాన్‌గంజ్ గుమాస్తాల సంఘ ఎన్నికలు

హైదరాబాద్, ఏప్రిల్ 13

హైదరాబాదు ఉస్మాన్‌గంజ్ గుమాస్తాల సంఘం నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు తాడూరు శంకరయ్య తెలుకుంటవోల్ శేఖం గుప్త కె. లింగం, ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఆనందం, సహాయ కార్యదర్శులు శ్రీయుతులు ఆర్. జగన్నాథం, ఆర్. మల్లేశం కోశాధికారి శ్రీ సుల్తాన్‌పురం శంకరయ్య, న్యాయ సలహాదారు శ్రీ మాణిక్యరావు భారతి మరి 16 మంది కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా ఎన్నికైనారు

# రాష్ట్రంలో ట్రాక్టర్ల ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రభుత్వం పరిశీలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 12

రాష్ట్రంలో ట్రాక్టర్ ఫ్యాక్టరీ నెలకొల్పడానికి గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు తెలిసినది.

ట్రాక్టర్ తయారీకి అవసరమైన కొంత యితరసామాగ్రి ఇక్కడ లభిస్తుందికాబట్టి హైదరాబాద్ సమీపంలోనే ఏదోఒకచోట ఈ ఫ్యాక్టరీ నెలకొల్పాలన్న అనక్తిని కొన్ని ప్రైవేటుకంపెనీలు వ్యక్తంచేసినట్టు తెలిసినది. యంత్రభాగాలు మూసపోయడానికి ఉపయోగపడు రివల్లి క్ పోర్జ్ షాంప్, హిందుస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ వంటి కర్మాగారాలు ఇక్కడే ఉండడంవల్ల ట్రాక్టర్ల తయారీకి ఈ ఫ్యాక్టరీలు తోడ్పడగలవు కాబట్టి ఇక్కడే ట్రాక్టర్ల ఫ్యాక్టరీ నెలకొల్పాలని ప్రైవేటు కంపెనీలు యోచిస్తున్నవి.

రష్యాలో తయారైన ట్రాక్టర్లు మనరాష్ట్రంలో రైతుల ఆదరాభిమానాలను చూరగొన్నది కాబట్టి రష్యా సహకారంతో ఇదేతరహా ట్రాక్టర్లు తయారుచేసే ఫ్యాక్టరీని నెలకొల్పాలని ఒక ప్రైవేటుకంపెనీ యత్నిస్తున్నది.

వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పించినది కాబట్టి ట్రాక్టర్ ఫ్యాక్టరీస్థాపనకు ఇతోధిక ప్రాముఖ్యం ఏర్పడినది.

అప్పుడు కాయిడానివల్లనే ట్రాక్టర్లు ఇతర వ్యవసాయ పరికరాలు సరఫరా చేయడానికి ఈకార్పొరేషన్ను నెలకొల్పారు కాబట్టి ఈట్రాక్టర్లు అమ్మకానికి గిరాకీ హెచ్చుపర్చుతుంది.

రాష్ట్రంలో కొన్ని ఎరువుల ఫ్యాక్టరీల ఏర్పాటు అవకాశాలను గురించి కూడా రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నది విశాఖపట్టణంలో ప్రైవేటుకంపెనీ ఆధ్వర్యాన నెలకొల్పే ఎరువుల ఫ్యాక్టరీతో బాటు, కొత్తగూడెంలో ప్రభుత్వ రంగంలో ఒక ఎరువుల ఫ్యాక్టరీ ఏర్పాటు సంభవం.

కొత్తగూడెంలో స్థానికంగా లభించే నేలబొగ్గునువినియోగించుకుని ఎరువులు తయారుచేసేఫ్యాక్టరీ ప్రభుత్వరంగంలో నెలకొల్పనలిచారు.

ప్రభుత్వ ఎరువుల కార్పొరేషన్ ఈ ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పుతుంది 30 కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ ఫ్యాక్టరీ నెలకొల్పుతారు ఎరువుల కార్పొరేషన్ ఈ ఫ్యాక్టరీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించినది. ప్రభుత్వం ఈ నివేదికను పరిశీలిస్తున్నది.

కొత్తగూడెంలో నెలకొల్ప దలచుకున్న ఫ్యాక్టరీతో బాటు రాష్ట్రంలో ప్రైవేటు రంగంలో మరో రెండు మూడు ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి అవకాశం ఉన్నదని ఈ ఫ్యాక్టరీ లన్నీ నెలకొల్పినప్పటికీ రాష్ట్రం రైతులకు అవసరమైన ఎరువులను సరఫరా చేయడానికి చాలక పోవచ్చు.

రాష్ట్రంలో ఎరువుల ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి ఉత్సుకతజూపే ప్రైవేటు పెట్టుబడిదార్లకు అన్నివిధాలా సౌకర్యాలు సమకూర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. బిర్లాలకు చెందిన ఒక కంపెనీ విజయవాడలో ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పడానికి సంసిద్ధత వ్యక్తం చేసినది. విశాఖపట్టణంలో ...నియా ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పడానికి అమెరికా కంపెనీ ఉత్సుకత వ్యక్తం చేసినది.

## మీరు బలహీనత కలిగి ఉన్నారా!

బలము, ఉత్సాహము, యౌవనము పొందుటకు గాని, స్త్రీ పురుష సంబంధరహస్యసుఖ సంకట వ్యాధుల నివారణ కొరకు నివారణ కొరకు గాని మీరు స్వయంగా వెంటనే డా॥ రాజ్‌పుత్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) గారిని ఉదయం 8 మొ. 1 గంట వరకు సా. 5 మొ. 9 గంటలవరకు సంప్రదించండి

**మేనేజర్ షాహి దవాఖానా**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఎదుట, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్ (ఆం.ప్ర.)
ఫోన్: నెం. 37513.

## గ్రామ సేవకుల శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ వారికార్యాలయం రాజేంద్రనగర్ హైదరాబాదు

### టెండరు నోటీసు

రాజేంద్రనగర్ లోవున్న గ్రామ సేవకుల శిక్షణ కేంద్రానికి చెందిన డెయిరీ వశువులకు వ్యవసాయ పశువులకు "చల్కా బేరు" ను 1968-69 సంవత్సరానికి ఒక ఏడాదిపాటు సప్లయి చేయడానికి సీలువేసిన టెండర్లను దిగువ సంతకం చేసినవారు 30-4-68నమధ్యాహ్నం 3 గంటలవరకు తీసుకుంటారు ఈ టెండర్లను రాజేంద్రనగర్ లోని గ్రామ సేవకుల శిక్షణ కేంద్రపు ప్రిన్సిపాల్ వారు వారి కార్యాలయంలో అదే రోజున మధ్యాహ్నం 3 గంటలకు తెరుస్తారు.

రేట్లను అమ్మకం పన్నుతోసహా 1000 కిలోగ్రాములకు ఇవ్వాలి.

టెండరు ఫారములను, షరతులను దిగువ సంతకంచేసినవారి కార్యాలయము నుంచి రెండు ఫారాలు చొ పెట్టుకు రు. 1/-చొప్పున కార్యాలయం పని వేళలలో రొక్కంగా చెల్లించి పొందవచ్చును టెండరు ఫారాలను ఇతరులకు ఇవ్వరాదు. టెండర్లు గడువు తేదీలోగా సీలువేసిన టెండర్లను స్వయంగా వచ్చి ఆయా అధికారికి ఇవ్వవచ్చును లేదా "రిజిస్టర్డ్ పోస్టు ఎక్నాలెడ్జ్ మెంట్ డ్యూ" ద్వారా కూడా పంపవచ్చును. శిక్షణ కేంద్రానికి సరఫరా చేయదలచిన "చల్కా బేరు"ను 25 సంచులు (పల్లాలు)గా నమూనాలను టెండర్లతో పంపాలి

గడువు తర్వాత వచ్చే టెండర్లు తీసుకోబడవు. టెండరును స్వీకరించడానికి, నిరాకరించడానికి ప్రిన్సిపాల్ వారికి సర్వాధికారాలున్నాయి.

(సం) ప్రిన్సిపాల్


మా మల్లేపల్లి బ్రాంచిలోని
ఉలెన్, సిల్కు, సింథెటిక్ వస్త్రాలకు
...గి రేట్లకు
నేనే ఆఖరి రోజు
**ఫాసమనా** (సెక్షన్)
ఎలక్ట్రిక్ షు క్లీనర్స్
(A.A.)

హెడన్సా


మూల వ్యాధులకు.
ప్రతి చోట దొరుకును


## మేయర్ కొండారెడ్డికి రెజిమెంటల్ బజార్ పౌరుల సన్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
సికిందరాబాద్, ఏప్రిల్ 12

జంటనగరాలకు మేయర్‌గా ఎన్నికైన శ్రీ కొండారెడ్డి గౌరవార్థం రెజిమెంటల్ బజారు పౌరులు ఇటీవల హిల్ స్ట్రీట్ ప్రభుత్వోన్నత పాఠశాలలో అభినందన సభ జరిపారు.

పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షత వహించారు. రైల్వే కార్మిక నాయకుడు శ్రీ ఎస్. బి. గిరి సిఖ్ గురుద్వారాకు చెందిన కెశవసింగ్ మోహన్‌సింగ్, కూడా సభకు హాజరైనారు.

డాక్టర్ రాంసింగ్ స్వాగతంచెప్పారు. శ్రీ సుబ్బారావు సన్మాన పత్రం చదివారు. నగర మేయర్ గా ఎన్నికైన తమ బస్తీకి చెందినవ్యక్తి అయినందుకు బస్తీ ప్రజల పక్షాన ఆయనకు తన హర్షం తెలిపారు కౌన్సిలర్ గా, వర్క్స్ కమిటీ, అక్ట్రాయి కమిటీ చైర్మన్‌గా శ్రీ కొండారెడ్డి సాధించిన విజయాలను ఆయన వివరించారు.

అధికారంలోకి వచ్చినా శ్రీ కొండారెడ్డి అవినీతిపరుడు కాలేదని పేదప్రజల పట్ల గల ప్రేమ, నిస్వార్థసేవ కారణంగా ఆయన ఈ స్థాయికి రాగలిగారని శ్రీ ఎస్.బి. గిరి అన్నారు.

శ్రీ కొండారెడ్డి శ్రీ వై. లంకేలీశ్వరుకు హఠాన్మరణంపట్ల సంతాపం తెలియజేసే తీర్మానం ప్రతిపాదించారు. వారి మృతివల్ల బస్తీకి విపరీత నష్టంవాటిల్లినదని ఆయన అన్నారు. తనపట్ల ఆదరాభిమానాలు ప్రకటించినందుకు ఆయన బస్తీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి, పరిశ్రమలమంత్రి ల సహకారంతో తాను మంచినీటి సౌకర్యం కల్పించడానికి మంచిరోడ్లు వేయించడానికి ప్రయత్నిస్తున్నానని ఆయన అన్నారు.

మంత్రి శ్రీ గురుమూర్తి మేయర్ శ్రీ కొండారెడ్డికి శుభాకాంక్షలర్పించారు. సాయుధ దళాకార్మిక స్త్రీమీద దాడిచేయడానికి వచ్చినప్పుడు శ్రీ కొండారెడ్డి వైదికాంతు సభ్యులైన యువకుల సహాయంతో వీరోచితంగా ప్రతిఘటించారని ఆయన ఈ సందర్భంలో గుర్తుచేశారు.

హుసేన్‌సాగర్ కట్టను హైదరాబాద్ మెరీనాగా తయారు చేయాలని. పార్కులు హోటళ్ళు నిర్మించాలని, చెరువు చుట్టూ రింగ్ రోడ్డు వేయాలని. ట్రాఫిక్ రద్దీతగ్గించడానికి భూగర్భ రోడ్లు తయారు చేయాలని ఆయన నగర సౌందర్యాభివృద్ధి కోసం సూచనలు చేశారు. శ్రీ కొండారెడ్డి, చాలా బాగా పనిచేస్తున్నారు. కాబట్టి ముఖ్యమంత్రి సంతోషించి వివిధ పథకాల కోసం కార్పొరేషన్‌కు 10 లక్షలు గ్రాంటుగా ఇచ్చారని ఆయనచెప్పారు.

# మద్యనిషేధం అమలుకై ఇతోధిక సహాయం

(1వ పేజీ తరువాయి)

ఆయన అన్నారు.

అఖిలభారత మద్యనిషేధ మహాసభలను ప్రారంభిస్తూ మద్యనిషేధాన్ని మరింత విజయవంతంగా అమలు జరపడానికై ఉదారంగా గ్రాంటులను కేంద్రం మంజూరు చేయాలని శ్రీ అన్నాదురై కోరారు.

"మద్యనిషేధ ఉల్లంఘన నేరాల నెదుర్కొనడానికై పోలీసు బలగాన్ని పెంచేందుకై ఇతోధికంగా నిధులు కావాలని ఆయన అన్నారు, కేంద్రంనుండి సహాయం ఉన్నా లేకపోయినా, మద్యనిషేధాన్ని కొనసాగించాలనే డి.ఎమ్.కె. ప్రభుత్వ దృఢమైన వైఖరి తిరుగులేనిదని ఆయన అన్నారు.

మద్యనిషేధాన్ని అమలు జరపాలనే రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలను పాటించడం ద్వారా నష్టపడుతున్న రాష్ట్రాలకు అదనపు గ్రాంటును పైనాన్స్ కమిషన్ కేటాయించాలన్న మాజీ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం సూచనను శ్రీ అన్నాదురై ప్రశంసించారు.

మద్యనిషేధాన్ని రద్దుచేయడం ద్వారా మైసూరు ప్రభుత్వానికి 11 కోట్ల రూపాయలు అదనంగా రాబడి వస్తుందని పత్రికలలో నేడు వార్త చూడడంతో ఘనంపేపు తనకు అలా చేయాలనే భావం కలిగిందనీ, ఆర్థికంగా ఒత్తిడులకు ఇబ్బందులకు గురి అవుతున్న రాష్ట్రానికి ఇది ఎంతో ప్రలోభం కలిగించే మొత్తమని ఆయన అన్నారు.

కాని ఆ విధంగా ప్రభుత్వానికిలభించే ఎక్సైజ్ ఆదాయం వెనుక అసంఖ్యాక మైన తల్లులు పిల్లల ఆర్తనాదాలు తన మదిలో మెదిలాయనీ, 11 కోట్లు అయినా 20 కోట్లు అయినా ఆదాయానికి తాను సమ్మతించజాలననీ ఆయన అన్నారు.

"మద్యనిషేధమనేది సామాజిక జీవితానికి సంబంధించిన సమస్య కేవలం ప్రభుత్వాదాయానికి సంబంధించినది కాదు" అని ఆయన అన్నారు.

మద్యనిషేధం వంటి సమస్యలు రాజకీయ విభేదాలు అతీతమైనవనీ, దేశమంతటా మద్యనిషేధాన్ని ఖచ్చితంగా అమలు జరపడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలనీ ఆయనవిజ్ఞప్తి చేశారు.

మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వం మద్యనిషేధాన్ని కఠినంగా అమలు జరుపుతుండగా కాంగ్రెసు అధికారంలో ఉన్న కొన్ని రాష్ట్రాలుమద్యనిషేధాన్ని రద్దు చేయడం దురదృష్టకరమని, ఆయన అన్నారు. ఆ రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం మందలించగలదని ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు

పూర్వపు కాంగ్రెస్ ప్రభుత్వాలు కాని లేక బ్రిటిష్ ప్రభుత్వమే కాని ఇదివరలో చేసిన మంచిపనులన్నిటిని రద్దు చేయాలన్న డి.ఎమ్.కె విశ్వాసం కాదనీ, మద్యనిషేధం అట్టి మంచి పనులలో ఒకటనీ ఆయన అన్నారు.

మద్యనిషేధోల్లంఘనం మీరుతున్న విమర్శకు సమాధానం చెబుతూ, కొందరు అమలులో ఉన్న ఏ చట్టాన్ని అయినా ఉల్లంఘిస్తారని అంతమాత్రాన ఏ చట్టాన్ని బాధ్యతాయుత ప్రభుత్వమైనా రద్దు చేయజాలదనీ ఆయన అన్నారు

మద్యనిషేధాన్ని చలనచిత్రాలు, నాటకాలు, కథా కాలక్షేపాల ద్వారా ప్రచారం చేయాలనిఆయనసూచించారు

### దెలిగేట్లను దిగ్భ్రమ కొల్పిన ఉదంతం

అఖిలభారత మద్యనిషేధ మహాసభ సమావేశ మందిరంలో నీరా సీసాలను చూసి డెలిగేట్లు నిశ్చేష్టులైనారు. సదస్సులకు నీరా పానీయం అందజేసినపుడు వారికి విస్మయం కలిగినది.

ఉత్తరాదినుండి వచ్చిన ఒక వృద్ధ మహిళ డెలిగేటుకు నీరాసీసా అందించగా ఆమె నిశ్చేష్టురాలై ఆశ్చర్యపోయింది. సీసాలోవున్నది తీపికల్లు మాత్రమేనని ఒక అధికారి ఆమెకు వివరించగా ఆమె విస్మయం ప్రకటించినది.

# రోడ్డు నిర్మాణ పథకాల అమలుకు నిధులకొరత

## రవాణాశాఖ వార్షిక నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (యు.ఎన్.ఐ.)

1967-68 సంవత్సరకాలంలో రోడ్ల నిర్మాణ కార్యక్రమంలో ఆశించిన ఫలితాలను సాధించలేక పోయినప్పటికి నౌకా రవాణా విషయంలో చెప్పుకోతగిన అభివృద్ధినే సాధించినట్టు రవాణా నౌకాయాన వ్యవహారాల మంత్రిత్వశాఖ నివేదికలో పేర్కొన్నారు.

భారత రిజిస్టరైన నౌకల రవాణా శక్తి 20 లక్షల టన్నులవరకు పెరిగినది. 86 వేల జి. ఆర్. టి శక్తిగల కొత్త నౌకలను సేకరించారు సుమారు 98 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేయడం; 119 లక్షల టన్నుల ఇనుపరాయి 11 లక్షల టన్నులయంత్రసామగ్రి ఎగుమతి చేయడం జరిగినది.

దేశంలోని ఎనిమిది ప్రధాన ఓడరేవులను అభివృద్ధి చేసారు. కలకత్తా, మద్రాసు రేవుల విస్తరణ కార్యక్రమం మరగుటూరీ టూటికోరిన్ రేవుల అభివృద్ధి కార్యక్రమం చేపట్టినట్టు ఆ వార్షిక నివేదికలో వివరించారు.

నౌకా నిర్మాణం కేంద్రాల అభివృద్ధికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగినది.

ఆర్థిక క్లిష్ట పరిస్థితులేర్పడ్డా రోడ్డు నిర్మాణ కార్యక్రమంలో ప్రధానమైన సరిహద్దు రోడ్లతో సహా జాతీయ రోడ్డు పథకాలు మాత్రం నిర్మించడం జరిగినదని నివేదికలో వివరించారు.

గంగా బ్రహ్మపుత్ర ప్రాంతాలలో వరద నివారణ ప్యాకేజ్ కు రవాణాశాఖ సౌకర్యాలకు అభివృద్ధి చేయడానికి పథకాలను రూపొందించినట్టు నివేదికలో పేర్కొన్నారు.

నాలుగవ ప్రణాళికకు సంబంధించిన పథకాలనుకూడా చేపట్టినట్టు నివేదికలో వివరించారు. 1966-67వ సంవత్సరకాలంలో షిప్పింగ్ కార్పొరేషన్ 470 లక్షలు లాభం ఆర్జించినది.

## దేవరకొండ పాఠశాల వార్షికోత్సవం

దేవరకొండ, ఏప్రిల్ 12

దేవరకొండ ఉన్నత పాఠశాల వార్షికోత్సవము శ్రీ యు. రంగారెడ్డి పంచాయితీ సమితి అధ్యక్షులుఅధ్యక్షతన ఇటీవల జరిగినది, హెడ్మాష్టరు పాఠశాల వార్షిక నివేదిక, విద్యార్థి సంఘకార్యదర్శి తన సంఘం నివేదిను చదివారు. శ్రీ కె. రామమోహనాచార్యులు జిల్లావరిషత్తు డిప్యూటీ సెక్రటరీ యం, కోడలరావు విద్యాకమిటీ అధ్యక్షుడు ప్రసంగించారు. ఆ సమయములో ఆటల పోటీలు, వక్తృత్వ పోటీలు వ్యాసరచనా పోటీలు నిర్వహించబడినవి. జి.పి. డిప్యూటీ సెక్రటరీ హిందీ సర్టిఫికేటులను శ్రీ యు. కోడలరావు బహుమతులను పంచారు. శ్రీ ఎస్ ఆర్ వలసేన్ దర్శకత్వములో "త్యాగమూర్తి" నాటకమును ప్రదర్శించారు.

## గుంటూరులో క్రీడల సమాఖ్యకు ప్రారంభోత్సవం

గుంటూరు, ఏప్రిల్ 12

బ్రహ్మానందరెడ్డి స్టేడియం భవనంలో ఆంధ్రరాష్ట్ర ఆటల, క్రీడల సమాఖ్యను రాష్ట్ర ... శ్రీ వి.వి. రాజు ప్రారంభోత్సవం చేస్తూ, ఆటలు, అనేక విభాగాలుగా ప్రోత్సహించవలసిన ... క్రీడాకారుల ఉపయోగార్థం ... నిధిని ప్రారంభించాలనే తలంపు, ఆంధ్ర ఒలింపిక్ సంఘానికి గలదని అన్నారు.

రాష్ట్ర మద్యనిషేధ శాఖా మంత్రి శ్రీ ... కృతజ్ఞతలు తెలిపారు.

నిధిరేపు సేకరణ పెట్టిన కార్యక్రమాలు ... జిల్లాలో ... కౌన్సిల్ పూర్తి సహకారం ... మాజీ క్రీడాకారులు ... కార్యదర్శి ... దర్శి వందన సమర్పణ గావించారు.

## డాక్టర్ హానిమన్ 213వ జయంతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, ఏప్రిల్ 12

హోమియో వైద్యశాస్త్ర అధ్యయన ... ఆధ్వర్యాన ఇటీవల ... హిందీ ... కాలేజీలో డాక్టర్ హానిమన్ 213వ జన్మదినోత్సవ సభ జరిగింది. సభకు డాక్టర్ యస్. రామయ్య అధ్యక్షత వహించారు. ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన డాక్టర్ ఎ. నాగరాజ్ డాక్టర్ హానిమన్ ప్రతిభా విశేషాలను హోమియో వైద్యమునకు ఆయన సేవలను వివరించారు.

## రైల్వే రక్షక దళ సభ్యుని కాల్పుల వల్ల ఒకని మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఏప్రిల్ 12

కర్నూలుజిల్లా తిమ్మాంచెర్ల స్టేషన్ యార్డులో నేడు రైల్వే వ్యాగన్ల నుండి గోధుమలబస్తాల చోరీకి పూనుకున్న ముఠా రైల్వేరక్షక దళం సభ్యునిపై రాళ్ళు రువ్వి కత్తితో దాడిచేయగా రక్షకదళం సభ్యుడు ఆత్మరక్షణకై కాల్పులు సాగించాడని తెలిసినది.

## నల్లకుంటలో సాంస్కృతిక సంఘం ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 12

నల్లకుంటలోని సాంస్కృతిక సంస్థ యువసాహితీ సాంస్కృతిక సమాఖ్యను శ్రీ కె.ఆర్.సోమయాజులు ఇటీవల ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమానికి శ్రీ పి. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

## సీతాఫల్ మండిలో హరికథా కాలక్షేపము

సికిందరాబాద్, ఏప్రిల్ 12

సీతాఫల్ మండిలో స్థానిక బాలభక్త భజన సమాజం ఆధ్వర్యాన గత ఆదివారం నుండి శ్రీరామనవమి ఉత్సవాలు కొనసాగుతున్నవి. ఈ సందర్భంలో "ద్రౌపదీ పరిణయం హరికథా కాలక్షేపము జరిగింది.

## నేడే చిలుకూరులో వెంకటేశ్వరస్వామి రథోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 12

చిలుకూరులోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా 13వ తేదీన శ్రీ స్వామివారి రథోత్సవం జరుగుతుంది. రథోత్సవం తిలకించడానికి చిలుకూరు వచ్చే యాత్రికుల కోసం సికింద్రాబాదు డిపోనుండి దేవాలయంవరకు బస్ సౌకర్యం కల్పించడమైనది. ఆర్.టి.సి. డిపోనుండి బస్సు, రేపు సాయంత్రం 5 గంటలకు బయలు దేరుతాయి. ఆదివారంనాడు శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి అభిషేకము జరుగుతుంది. ఆరోజు ఉదయం 9-30లకు ఒక బస్సు మధ్యాహ్నం 3 గంటలకు మరి ఒక బస్సు సిటీ డిపోనుండి చిలుకూరు వెళ్ళుతాయి.

## కోటగడ్డ గ్రామంలో అగ్ని ప్రమాదం

(ఆంధ్రభూమి విలేకరి)
భద్రాచలం, ఏప్రిల్ 12

మద్దిమళ్ళ గిరిజన సమితికి చెందిన కిన్నాపురం గ్రామంనకివారు కోటగడ్డలో అగ్ని ప్రమాదం జరిగి ఒక గేదెదూడ అగ్ని ప్రమాదానికి గురై కాలి మరణించినట్లున్నూ, 8 సంవత్సరాల బాలుడు కాలిగాయాలై ఆసుపత్రిలో చేర్చబడినట్లును సుమారు 32 యిండ్లు దగ్ధమయినట్లును రెడిహాట్రం బస్తాలు బూడిదయినట్లున్నూ అందిన వార్తలనుబట్టి తెలుస్తూంది

సుమారు 8000/-విలువగల పోట్లు, వంట పరికరాలు దగ్ధమయినట్లున్నూ తెలియవచ్చింది.

## 23నుండి ప్రత్యక్ష చర్యకు ఆర్.టి.సి. సిబ్బంది నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 12

ఆర్.టి.సి. సిబ్బంది సంఘం కేంద్రకమిటీ ఈనెల 11నజరిగినసమావేశంలో ఆర్.టి.సి. ఉద్యోగుల వేతనాల స్కేళ్ళ సవరింపు కరువుభత్యం హెచ్చింపు మొదలైన విషయాలలో ఆందోళన ద్వారా సాధించిన ఫలితాలను పరిశీలించి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించింది కేంద్రకమిటీ సభ్యులు పైఅంశాలపై సుదీర్ఘ చర్చలు జరిపిన అనంతరం ఆర్.టి.సి. ఉద్యోగుల కనీస కోర్కెలను పరిష్కరించడంలో రోడ్ రవాణా కార్పొరేషన్ అధికారులు ఆలస్యం చేస్తున్నందుకు ఈ సందర్భంలో ప్రభుత్వం అవలంబించిన వైఖరిపట్ల ఆందోళనను వ్యక్తం చేసారు. ఈనెల 20 తేదీలోపల ఆర్.టి.సి సిబ్బంది కనీస కోర్కెలను మన్నించాలని కేంద్ర కమిటీ సమావేశం ఆర్.టి.సి. అధికారులను కోరింది. ఆర్.టి.సి. అధికారులు సిబ్బంది కోర్కెల పరిష్కారానికి సానుకూలమైన ఒక పరిష్కార మార్గాన్ని ఈనెల 20తేదీ లోగా కనుగొనకపోతే ప్రత్యక్ష చర్యకై కొనడానికి సమావేశం నిశ్చయించింది 23వ తేదీనుండి నాలుగురోజులపాటు డివిజనల్ హెడ్ క్వార్టర్స్, డిపోలవద్దనిరాహార దీక్షలు కొనసాగించడానికి సమావేశ సభ్యులు నిర్ణయం గైకొన్నారు. ఆర్. టి. సి. సిబ్బంది సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. పి. రంగారావు కార్యదర్శి శ్రీ వై. వి. రామరావు నిరాహార దీక్షలో పాల్గొంటారు 23 వ తేదీన నిరసన ప్రదర్శనలు 26 వ తేదీన "ధర్నా"జరపడానికి సమావేశం నిశ్చయించింది. ఆర్. టి. సి. ఉద్యోగులకు బోనస్ చట్టం చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానాన్ని ఆమోదించింది.

అంతకు ముందు సమావేశ సభ్యులు అమెరికా నీగ్రో హక్కుల ఉద్యమం నాయకుడు డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ యూరి గగారిన్ మృతి పట్ల సంతాపం ప్రకటించారు.

సమావేశానికి ఆర్.టి.సిసిబ్బందిసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ యం.వి.యస్ శర్మ అధ్యక్షత వహించారు.

## కోరమండల్ సంస్థ విక్రయ ప్రచార సిబ్బంది సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 12

కోరమండల్ ఫెర్టిలైజర్ లిమిటెడ్ ప్రతినిధులు, ఇ. ఐ. డీ-పారీ లిమిటెడ్ ప్రతినిధులు నిన్నటి వరకు జూబిలీ హాల్‌లో సమావేశాలు జరిపి అమ్మకాలకు సంబంధించిన పెక్కు విషయాలను చర్చించారు.

పారీ కంపెనీ ప్రాంతీయాధికారులు, విక్రయ ప్రచార సిబ్బంది, అమ్మకాలకు సంబంధించిన అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

జనసంబంధశాఖ సంచాలకుడు శ్రీ బి.ఎన్. రామన్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కళాశాలనుండి శ్రీ ఎ.ఎన్. శరీన్‌వకీర్ ముల్లాన్ పొగాకుకంపెనీ మార్కెటింగ్ మేనేజర్ శ్రీ ఎస్. కె. డొనాల్డ్ ప్రభృతులు ఈ సమావేశంలో ప్రసంగించారు.

ఎరువుల అవసరాలు మొదలైన పెక్కు విషయాలనుగురించి ప్రసంగాలు జరిగాయి.

సమావేశాలు రెండు రోజుల పాటు జరిగాయి.


రాజేశ్వర్-సికింద్రాబాద్
(నేడు. రేపు)
ఉదయం 11-00 గంటలకు
**జమీందారు**
(తెలుగు)
నా. ఎ. నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, కృష్ణకుమారి, ఎల్. విజయలక్ష్మి వగైరా

RAHAT MAHAL
ఫోన్: 82647
నేడే చూడండి
మహిళా ప్రపంచాన్ని మనోజ్ఞంగా చిత్రీకరించిన మహత్తర సాహసోపేత కృత్యాలుగల చిత్రం
DINO De LAURENTIIS PRESENTS
KISS THE GIRLS & MAKE THEM DIE
A COLUMBIA PICTURES RELEASE
TECHNICOLOR
మిచల్ కోనర్స్, దర్తిప్రావిన్, రఫ్ వల్లాన, మార్గరెట్ లీ.
ఆటలు: 3-30, 6-30, 9-30.

టివోలి
నేడే చూడండి!
HOTEL
TECHNICOLOR FROM WARNER BROS.
ప్రముఖ తారాగణం
నేడు మ. 3 30లకు మ్యాట్నీ

రహత్-ముషీరాబాద్
(నేడు. రేపు)
ఉదయం 11.30 గంటలకు
దొంగలున్నారు జాగ్రత్త
(సరికొత్త కాపీ) (తెలుగు)
జి. వరలక్ష్మి, గిరిజ, రాజనాల, శివరావు, రమణారెడ్డి, వగైరా.
రేట్లు: రు.0-50, 0-80, 1-10, 1-60

సీతాపూర్ కంటి వైద్యశాల సహాయార్థం
బి.ఆర్. ఫిలిమ్స్ వారి
"వక్త"
(టెక్నికలర్)
సునీల్‌దత్, రాజ్‌కుమార్, బలరాజ్ సాహ్ని, సాధన, షర్మిలాటాగూర్.
బసంత్-హైదరాబాద్
రేపు ఉదయం 9.00 గంటలకు
ప్రవేశ రుసుములు: మామూలు
ఆటలకు వలెనే

నేడే చూడండి
సాంఘిక సంస్కారాత్మకమైన చిత్రం

సాహసం
దేవిక, జగ్గయ్య, పేకేటి శివరాం, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, మధుమతి (కొత్తతార)
విజయలక్ష్మి టాకీస్
అమీర్‌పేట
సెలెక్ట్-బొలారం
రోజూ 3 ఆటలు: 3-00. 6-15.9-30
విజయరిలీజ్

నేడే చూడండి!
ప్రతి ఒక్కరూ చూచితీరవలసిన శృంగారరస ప్రధాన చిత్రం
డి. ఎస్. ఆర్. ప్రొడక్షన్స్ వారి
**నవయువతి**
(తెలుగు)

నటీనటులు: రవిచందర్, జయలలిత, నగేష్, మనోరమ
నోబుల్ రాజరాజేశ్వరి
హైదరాబాద్ వరంగల్
ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30
—మేఘదూత్ మువీస్ రిలీజ్

వివాహ శుభకార్యములకు
బహుమతులకు
**యెల్లం రామన్న అండ్ కంపెనీ**
హోల్ సేల్ మరియు రిటేల్
బనారసు, గద్వాల బట్టల దుకాణము
3-3-585, జనరల్ బజారు, సికింద్రాబాదు టెలిఫోన్: 78616
మావద్ద బనారసు • బెంగుళూరు • కంచి • ధర్మవరం • ఆర్ని • సేలం • వరయూరు • గద్వాల మరియు యితర రకముల చీరెలు కొత్త డిజైనులలో సరసమైన ధరలకు దొరుకును.
ఒకసారి ప్రయత్నించండి మీకే తెలుస్తుంది

అదనంగా, అదనపు ట్రెడ్ మైలేజి నిచ్చేది

డన్‌లప్ హైవే
డబుల్ డెక్ ట్రెడ్ కలిగిన
ట్రక్కు మరియు బస్సు టైరులు

1 ఎక్కువకాలం మన్నిక
2 వేడెక్కని నడక
DGC-41 TEL
డన్‌లప్ మీకు మార్గదర్శి!

## ఉత్తరప్రదేశ్ గ్రామంలో రెండు మతవర్గాల మధ్య ఘర్షణలు

హైదరాబాద్, ఏప్రిల్ 11 (పి.టి.ఐ)

ఖామ్పూర్ ఉత్తరప్రదేశ్ గ్రామంలో గత మంగళవారం నాడు రెండు మతవర్గాల మధ్య ఘర్షణ జరిగిన ఫలితంగా 11 మంది గాయపడ్డారు. 58 మందిని పోలీసులు అరెస్టు చేసారు.

## ఇజ్రాయెల్ తో చర్చలకై సమితి ప్రతినిధి రాక

టెల్ అవివ్, ఏప్రిల్ 12 (ఎ.ఎఫ్.పి.)

పశ్చిమాసియా సమస్య శాంతియుత పరిష్కారానికి ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నియమించిన ప్రత్యేక ప్రతినిధి గున్నార్ జారింగ్ ఇజ్రాయెల్ అధికారులతో సంప్రతింపుల కోసం విమానంలో ఇక్కడకు వచ్చారు.


చిరునామా మార్పు

కేంద్రీయ హిందీ నిదేశాలయ (సెంట్రల్ హిందీ డైరెక్టొరేట్), విద్యా మంత్రిత్వశాఖ, కార్యాలయం 1968 ఏప్రిల్ 1వ తేదీ నుంచి "వెస్ట్ బ్లాక్ నెం. 7, ఆర్. కె. పురం, న్యూఢిల్లీ" చిరునామాలో ఇప్పుడు పనిచేస్తోంది. ఇందుకు సంబంధించిన వారందరూ, నూతన చిరునామా క్రింది విధంగా వుంటుందని గమనించగలరు.

డి డైరెక్టర్

కేంద్రీయ హిందీ నిదేశాలయ

విద్యా మంత్రిత్వ శాఖ

వెస్ట్ బ్లాక్ నెం. 7, ఆర్. కె. పురం, న్యూఢిల్లీ



నేడే చూడండి! నేడే చూడండి!!

అన్నపూర్ణావారి

ఇద్దరు మిత్రులు

నిర్మాత: డి. మధుసూదనరావు దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

నాగేశ్వరరావు, గుమ్మడి, రాజసులోచన, ఇ. వి. సరోజ వగైరా

అలంకార్-సికిందరాబాద్ అప్సర-లాల్ దర్వాజ

రోజూ ఆటలు: 2-30, 6-00, 9-30 నవయుగ



8వ సంయుక్త వారం!

ప్రతివారు చూచి ఆనందిస్తున్న చిత్రం

అజం అర్జున వారి

తల్లి ప్రేమ



పద్మశ్రీ ఎన్. టి. రామారావు, సావిత్రి, రామమోహన్, కాంచన, నాగభూషణం, ఛాయాదేవి

దీపక్-హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

-పూర్ణా రిలీజ్



విజయవంతమైన 6వ సంయుక్త వారం

అశోక్-హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్

మరియు రామా మోహన్ సుందర్

వరంగల్ నిజామాబాద్ ఖమ్మంమెట్టు

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

గమనిక: కాంప్లిమెంటరీలు చెల్లనేరవు



5వ సంయుక్త వారం




సాగర్ నటరాజ్

హైదరాబాద్ సికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 2-00, 6-00, 9-30

లక్ష్మి శ్రీనివాస్ మహల్

వరంగల్ ఖమ్మంమెట్


# కోర్టులలో ప్రాంతీయ భాషల వాడకానికి గోవింద మీనన్ సమర్థన

న్యూఢిల్లీ ఏప్రిల్ 12 (యు.ఎన్.ఐ.)

సుప్రీంకోర్టు వ్యవహార భాషగా ఇంగ్లీషుకు బదులు హిందీని, హైకోర్టులలో ప్రాంతీయభాషలను ప్రవేశపెట్టిన తర్వాత దేశంలోని కోర్టుల మధ్య సమైక్యత దెబ్బతింటుందేమోనన్న అనుమానం సరికాదని కేంద్రన్యాయశాఖ మంత్రి శ్రీ గోవిందమీనన్ నేడువ్యక్తం చేశారు.

"ఉన్నతకోర్టులలో వ్యవహార భాష న్యాయవిద్యకు బోధనాభాష" అనే అంశంపై చర్చాగోష్ఠిని ప్రారంభిస్తూ శ్రీ మీనన్ కోర్టు వ్యవహారాలకు భారతీయ భాషలు పనికిరావన్న వాదాన్ని ఖండించారు. ఈ గోష్ఠిని భారత బార్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేశారు.

మధ్య యుగంలో ఇంగ్లీషు కోర్టులలో ఫ్రెంచి, లాటిన్ భాషలను తొలగించడానికి పూనుకొన్నప్పుడు అప్పటి వారు ఇటువంటి అపోహలనే ప్రకటించారని శ్రీ మీనన్ అన్నారు.

శ్రీ మీనన్ ప్రసంగం తర్వాత ప్రవచనమిస్తూ మాజీ అటార్నీ జనరల్ శ్రీ ఎం. సి. సెతల్వాడ్ ప్రస్తుత అటార్నీ జనరల్ శ్రీ సి.కె. దఫ్తరీ ఇంగ్లీషును వదులుకొనేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు.

శ్రీ దఫ్తరీ ఇంగ్లీషు నిరవధికంగా కొనసాగాలని ప్రకటించగా, శ్రీ సెతల్వాడ్ హిందీని దేశమంతటా కోర్టు భాషగా గుర్తించేవరకు ఇంగ్లీషుకూడా వాడుకలో ఉండాలని అన్నారు.

శ్రీ ఎం.సి. సెతల్వాడ్ తమ అధ్యక్షోపన్యాసంలో దేశంలోని శాసనాలన్నీ, ఏదో ఒక్క భాషలో మాత్రమే ఉండాలని ఆ భాష ఏదైనా కావచ్చునని, అలా ఉన్నప్పుడే ఫెడరల్ వ్యవస్థపరిగా పనిచేస్తుందని అన్నారు.

దేశప్రజలకు న్యాయం చేకూరాలి, దేశసమైక్యత కాపాడబడాలి ఈ రెండు విషయాలను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యనుపరిశీలించాలనిఆయనకోరారు.

శాసనాలనుహిందీలోనుండిప్రాంతీయ భాషలలోకి ప్రాంతీయ భాషలలోనుండి ఇంగ్లీషులోకి తర్జుమాచేయడం సాధ్యమయే పనికాదు. అలాచేస్తే మన దితర్జుమాకారులదేశంగా మారిపోతుంది.

న్యాయవిద్యను ఇంగ్లీషులో బోధించకపోతే ప్రమాణాలు పడిపోతాయని ఆయన అన్నారు.

శ్రీ దఫ్తరీ మాట్లాడుతూ న్యాయస్థానాలలో ప్రాంతీయ భాషలను వాడడం, చట్టాలను ప్రాంతీయభాషలలోకి తర్జుమాచేయడం అన్నది ఆలోచించడానికి కూడా వీలులేదని అన్నారు.

ఈచర్చాగోష్ఠి రెండు రోజులు సాగుతుంది. సుప్రసిద్ధ న్యాయవేత్తలు శ్రీయుతులు ఎ. కె. సేన్ వి. కె. కృష్ణ మీనన్ ఎ.ఎస్.ఆర్. చారి డాక్టర్ సి. బి. అగర్వాలా తదితరులు పత్రాలు చదువుతారు.

## భారతదేశంలో సోవియట్ కవులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

1968 సంవత్సరానికి భారత-సోవియట్ సాంస్కృతిక ఆదాన ప్రదాన కార్యక్రమాన్ని అనుసరించి ఇద్దరుసభ్యులతోకూడిన సోవియట్ కవుల ప్రతినిధి వర్గం ఇక్కడికివచ్చింది. కజక్ కవిఅయిన ఒల్జాస్ సులైమెనోవ్. రష్యన్ కవయిత్రి శ్రీమతి రిమ్మాకజకోవా ఆప్రతినిధివర్గ సభ్యులు.

కజకస్తాన్ విశ్వవిద్యాలయంలోపట్టభద్రుడైన ఒల్జాస్ సులైమెనోవ్ చలనచిత్ర నిర్మాణ రంగంలో కూడా పనిచేస్తున్నారు. ఆయన తయారు చేసిన కజకస్తాన్ చరిత్ర అనే డాక్యుమెంటరీ చిత్రం ప్రఖ్యాతి గాంచింది. సోవియట్ దేశ యువక కమ్యూనిస్టు లీగ్ వారు ఆయనకు రెండు బహుమతులనిచ్చారు.

శ్రీమతి రిమ్మా కజకోవా లెనిన్ గ్రాడ్ విశ్వ విద్యాలయంలో పట్టభద్రులయారు.

శ్రీమతి రిమ్మా కజకోహ లెనిన్ గ్రాడ్ విశ్వవిద్యాలయంలోపట్టభద్రులయారు. మొదట ఆమె ఉపాధ్యాయిని వృత్తిని స్వీకరించారు. కాని 1967లో ఆ వృత్తి నుండి విరమించి కవిత్వ రచనలోనే నిమగ్నులైవున్నారు. ఆమె ఒక ప్రఖ్యాత అనువాదకురాలు కూడ, సోవియట్, జర్మన్, పోలిష్, స్పానిష్ కవుల రచనలను అనేకం ఆమె రష్యన్ భాషలోకి అనువదించారు.

ఈ ఇరువురు కవులు భారత దేశంలో నాలుగు వారాలపాటు పర్యటిస్తారు.

## లండన్ లో గాంధీ కాంశ్య విగ్రహం

లండన్, ఏప్రిల్ 12

లండన్, టావిస్టాక్ స్క్వేర్ గార్డెన్స్ లో మహాత్మాగాంధీ కాంశ్యవిగ్రహాన్ని మే 17న లేదా 18న ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ ఆవిష్కరిస్తారు.

శ్రీ విల్సన్ అభిప్రాయం తెలియగానే ఖచ్చితమయిన తేదీని ప్రకటిస్తామని మహాత్మాగాంధీ స్మారక సంఘం అధ్యక్షుడు లార్డ్ సోరెన్ సెన్ చెప్పారు.

టావిస్టాక్ గార్డెన్స్ మధ్యలో మహాత్ముని కాంశ్య విగ్రహాన్ని నెలకొల్పుతారు. ఫ్రెడ్డా బ్రిలియంట్ నిర్మించిన ఈవిగ్రహం ఖరీదు 10 వేల పౌండ్లు ఈ విగ్రహాన్ని నెలకొల్పడానికి కావలసిన స్థలాన్ని కామ్ డెన్ బరో విరాళంగా యిచ్చింది.

18 అంగుళాల మూడు మెట్లుండే నాలుగడుగుల ఎత్తు వేదికమీద మహాత్ముని కాంశ్యవిగ్రహాన్ని నెలకొల్పుతారు. ఫ్రెడ్డా బ్రిలియంట్ తయారు చేసిన ఉత్తమ కళాఖండాలలో ఇదొకటని అంటున్నారు.

మహాత్ముని స్మారక చిహ్నాన్ని లండన్ లో నెలకొల్పాలనే ఆలోచన 1953లో తొలుత వచ్చినప్పటినుంచీ ఈయత్నంతో లార్డ్ సోరెన్ సెన్ కు సంబంధమున్నది.

శ్రీకృష్ణమీనన్ చాలా సంవత్సరాలు రాజకీయాలలో పనిచేసిన కామ్ డెన్ బరో కౌన్సిల్ ఈస్థలాన్ని విరాళంగా 1962లో ఇచ్చినది.

# ఈ యేడాది వినియోగ వస్తువులు సమృద్ధిగా లభించే సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (యు.ఎన్.ఐ)

ఇకపై వినియోగవస్తువుల ఉత్పత్తి పెరుగుతున్నదని, వర్తమాన సంవత్సరంలో ఆ వస్తువుల కొరత ఉండబోదని తెలుస్తున్నది.

ఆ వస్తువులు ధాన్యాలు, చక్కెర, వంటనూనెలు, బట్టలు, కిరసనాయిలు, సైకిల్ టైర్లు, ట్యూబులు, మందులు, పిల్లల ఆహారం, అగ్గిపెట్టెలు, రేజర్ బ్లేడ్లు, టార్చిలైట్ సెల్స్, పాదరక్షలు.

ఈసరుకులు కావలసినన్ని లభించినప్పటికీ వాటిధరలు మాత్రం తగ్గక పోవచ్చు. అయితే గత సంవత్సరపు ధరలకె ఈసరుకులు వినియోగదారుకు కావలసినప్పుడల్లాదొరుకుతూఉంటాయి. వేరుసెనగ ఉత్పత్తి బాగా పెరిగినందున వనస్పతి ధరలు మాత్రం తగ్గవచ్చు.

ఈసరుకుల ధరలు తగ్గక పోవడానికి కారణం వీటి ఉత్పత్తిలో వాడే కొన్ని ముడిసరుకుల ధరలు తగ్గక పోవడమే అదీగాక ఉత్పత్తి దారుకు గిట్టుబాటుధర లభించేటట్టు చూడటం ప్రభుత్వం విధానంగా పెట్టుకున్నది.

ఈసంవత్సరం కిరసనాయిలు ఉత్పత్తి 20లక్షల టన్నులకు పెరుగుతుంది. రష్యానుండి మరో ఐదులక్షలటన్నుల కిరసనాయిలు దిగుమతి చేస్తారు.

వనస్పతి ఉత్పత్తి 4లక్షల 25వేల టన్నుల మేరఉంటుంది. అంటే గత సంవత్సరంపై 32వేల టన్నులు అధికం అన్నమాట.

బట్టల ఉత్పత్తి ఈయేడు 445కోట్ల మీటర్ల మేర వుంటుంది. ఇది గత సంవత్సరంకంటే 33 కోట్ల మీటర్లు అధికం.

సైకిల్ టైర్లు, ట్యూబులు గత సంవత్సరంకంటె 4 కోట్లు పెరుగుతాయి అందుచేత ఇక వీటికొరత ఉండదు.

గత సంవత్సరం 8590 టన్నుల మేరకే పిల్లల ఆహారం (పాలడబ్బాలు) మార్కెట్ కు సరఫరాకాగా, ఈ యేడు 10వేల టన్నుల మేరకు సరఫరా కావచ్చు.

ఈ సరుకుల ఉత్పత్తి ఒడుదుడుకులు లేకుండా కొనసాగడానికి అవసరమైన ముడి సరుకును దిగుమతి చేయాలని కేంద్ర వాణిజ్యమంత్రిత్వశాఖ నిర్ణయించినది.


చెకొస్లొవెకియా చలన చిత్రోత్సవం

1968 ఏప్రిల్ 12 నుండి 18 తేదీ వరకు

చిత్రాణి టాకీస్

రాణిగంజ్, సికింద్రాబాద్.

13-4-1968 నాటి ప్రదర్శనలు

కథాచిత్రం: "నవ్ ఇన్ ది నెట్" చెకొస్లొవేకియాలో "నవశకాన్ని" ప్రారంభించిన చిత్రం

డాక్యుమెంటరీ చిత్రం: "కింగ్స్ జర్నీ"

ప్రదర్శన సమయాలు: సాయంత్రం 3-30, 6-30, రాత్రి 9-30

అడ్మిషన్ రేట్లు:

రు. 2-90; రు 2-00; రు 1-40; రు 0-80

జనసంబంధ శాఖ,

హైదరాబాద్-ఎ.పి.


## రత్లామ్ ఘర్షణలలో 13 మందికి గాయాలు

భోపాల్, ఏప్రిల్ 12 (యు.ఎన్.ఐ.)

కర్ఫ్యూ అమలులోనున్న రత్లామ్ పట్టణంలో గతరాత్రి హోంగార్డులకు కొంతమంది ప్రజలకుమధ్య జరిగిన తీవ్ర ఘర్షణలలో ముగ్గురు పోలీసులతో సహా 13మంది తీవ్రంగా గాయపడ్డారు.

రత్లాం మేజిస్ట్రేట్ ప్రాథమిక దర్యాప్తు అనంతరం ముగ్గురు పోలీసులను సస్పెండ్ చేయాలని ఉత్తర్వు చేశారు. ఈదర్యాప్తుపై మొదటి తరగతి మేజిస్ట్రేట్ చేత దర్యాప్తు జరిపించాలని కూడా ఆయన సూచించారు.

పరిస్థితి ఇప్పుడు అదుపులో ఉన్నదని ప్రకటించారు.

## గత యేడాది రైళ్ళలో నుండి 24 లక్షల సరుకు దొంగతనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (యు. ఎన్. ఐ)

1966-67 సంవత్సరంలో రైల్వే ప్రెయిన్లు, వాగన్లనుండి 24 లక్షల 17వేల రూపాయల సరుకు రైల్వే గూడ్స్ షెడ్ లలో నుండి రెండు లక్షల 55వేలు విలువ చేసే సరుకు దొంగిలించబడినది.

గత ఐదేళ్ళలో ఇంత ఎక్కువ దొంగతనాలు జరిగి ఉండలేదు.

## నగరంలోనేడు

కాలభక్త సమాజం అధ్వర్యాన రాత్రి 8-30 గంటలకు చిలకల్ గూడా (లైన్ బజారు) లోని మురళీధర మందిరంలో హనుమాన్ జయంతి సందర్భంగా భజన, పూజలు, సహస్రనామార్చన జరుగుతాయి.

* * *

సీతాఫలమండి వీదలబస్తీలో విశ్వశాంతిసంఘం అధ్వర్యాన హనుమత్ జయంతి సాయంత్రం భజన, పాటకచేరి నాటకప్రదర్శనల అనంతరం శ్రీకృష్ణ స్వామినాయుడుచే అంగదరాయభారం హరికథాగానం

సీతాఫలమండి రైల్వేగేటుసమీపంలో కాలభక్త భజనసమాజం అధ్వర్యాన శ్రీరామనవమి ఉత్సవాల సందర్భాన రాత్రి 8గంటలకు కుమారికామినీరాజ్ భరతనాట్యం షేక్ మదీనాసాహెబ్ బృందం కర్ణాటక సంగీత కచేరీ, హైకోర్టు న్యాయమూర్తి గౌ॥ అనంతనారాయణ అయ్యర్ అధ్యక్షత వహిస్తారు.

## ఆజంజాహి మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి

వరంగల్ ట్రేడ్ యూనియన్ల తీర్మానం

వరంగల్, ఏప్రిల్ 12

ఇటీవల ఇక్కడ జరిగిన స్థానిక ట్రేడ్ యూనియన్ల సమావేశానికి రాష్ట్ర గుమాస్తాల సంఘ కార్యదర్శి శ్రీ ఆరుసం కొమురయ్య అధ్యక్షత వహించారు

ఆజంజాహి మిల్లు యజమానులు మిల్లును అక్రమంగా మూసివేయడానికి గై కొన్న లాకౌట్ ఫలితంగా మిల్లులోని కార్మికులు పెక్కు ఇబ్బందులను సమస్యలను ఎదుర్కొనవలసివస్తున్నదనీ ఆజంజాహి మిల్లు వ్యవహారాలలో జోక్యం కల్పించుకొని మిల్లు కార్మికుల పరిస్థితులను మెరుగు పరచడానికిసత్వర చర్యలు గై కొనవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతూ సమావేశ సభ్యులు ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

ఆజంజాహిమిల్లు కార్మికులపట్లసానుభూతి ప్రకటించిన వ్యక్తులకు సంస్థలకు కృతజ్ఞతలు తెలుపుతూ మరొక తీర్మానాన్ని ఆమోదించారు.

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal L.M. E. E. Editor: Gora Sastry.

## హుస్నాబాద్ బ్లాక్ ఖరీఫ్ ప్రణాళికకు సమితి ఆమోదం

హుస్నాబాద్, ఏప్రిల్ 12

ఇటీవల జరిగిన హుస్నాబాద్ పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశంసమితి బ్లాక్ నకు చెందిన ఖరీఫ్ ప్రణాళికను ఆమోదించింది. అంతకుముందుసమావేశ సభ్యులు గ్రామ స్థాయిలోను బ్లాక్ స్థాయిలోను అమలు జరిగిన వివిధప్రగతి పథకాల ద్వారా సాధించిన అభివృద్ధిని సమీక్షించారు. వ్యవసాయము చిన్న చిన్న నీటివనరులకు సంబంధించిన పథకాలు గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలు, పరిశ్రమలు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణ సౌకర్యాలు, పశు సంవర్ధక విషయాలను వారు పరిశీలించారు.

సమితి అధ్యక్షుడు శ్రీముకుందరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యదర్శి జి. ముదుల్ హక్ ఆర్.డి.వో. శామ్యూల్, శాసన సభ్యుడు శ్రీ బి. రాజారామ్, జిల్లా అధికారులు హాజరైనారు. బి. డి. వో. బ్లాక్ నకు చెందిన ఖరీఫ్ ప్రణాళికను సమావేశానికి అందచేసారు. సమితి అధ్యక్షుడు, జిల్లాపరిషత్తు కార్యదర్శి జిల్లా డెవలప్ మెంట్ బోర్డు లక్ష్యాలు ఆశయాలను సమావేశ సభ్యులకు వివరించారు. వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి.వి. లక్ష్మణరావు వివిధ వ్యవసాయ పంటల రాలుబడి తగ్గడానికి పెరగడానికిగల కారణాలను తెలియ చేసారు. సమావేశ సభ్యులు ఖరీఫ్ ప్రణాళికపై చర్చజరిగిన మీదట దానిని ఆమోదించారు. 1967-68లో నూటికి నూరుపాళ్ళు పన్నులు వసూలు చేసిన 11గ్రామపంచాయతీలకు మెరిట్ బహూకరించారు. అంతకుముందు జిల్లా పరిషత్ కార్యదర్శి ఆర్.డి.వో. జిల్లా అధికారులతో కలసి చిగురుమామిడి, మహమదాపురం గ్రామాలను సందర్శించారు.

నూతులకు విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించవలసిందని చిన్ననీటి వనరులను పెంచవలసిందని ఈ రెండు గ్రామాల ప్రజలు జిల్లా అధికారులను కోరారు.

## మధ్యఆసియాఎడారిలో బంగారం గనులు

మాస్కో, ఏప్రిల్ 12 (ఎ.పి.)

సోవియెట్ మధ్యఆసియాలోని మురుంటావు ఎడారిలో కొత్త బంగారపు గనులు బయట పడ్డాయి.

అక్కడ ఎంతబంగారం లభిస్తుందో భూగర్భ శాస్త్రవేత్తలు అంచనాలు వేస్తున్నారు. ఆ ప్రాంతంలో భూమిని 6నుండి 10 అడుగులలోతు వరకు త్రవ్వగానే బంగారం ఖనిజం లభ్యమవుతుందని తెలుస్తున్నది.


నేడే చూడండి

జె.ఆర్.ఫిలిమ్స్

వక్త్

సాధనా సునిల్ దత్ రాజకుమార్

అజంతా-సికింద్రాబాద్

రోజూ 3ఆటలు; 2-30, 6-00, 9-30

మూవీస్ రిలీజ్



నేడే చూడండి! నేడే చూడండి!!

మంచి పాటలు గల చిత్రం!

మధుపిక్చర్సు

మంచికుటుంబం

దర్శకత్వం: వి. మధుసూదనరావు • నిర్మాత: వి. మల్లికార్జునరావు

బసంత్-హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3-00, 6-00, 9-30

శ్రీ దుర్గాకళామందిర్-వరంగల్

అశోక్-నిజామాబాద్ వెంకటలక్ష్మి-ఖమ్మంమెట్టు



నేడే చూడండి! నేడే చూడండి!!

అశేష ప్రజాదరణ పొందుతున్న అపూర్వ క్రైమ్ చిత్రం

గౌరీ ఆర్ట్ పిక్చర్స్ వారి

సర్కార్ ఎక్స్ప్రెస్



నిర్మాత: వై. వి. రావు దర్శకత్వం: ఎమ్. క్రిష్ణన్ పర్యవేక్షణ: ఎస్. భావనారాయణ సంగీతం: సత్యం

నటీనటులు: కృష్ణకుమారి, గుమ్మడి, బాలయ్య, రాజబాబు, కొట్టారక్కర, డా. రమేష్, రావికొండలరావు, విజయనిర్మల, విజయలలిత, జ్యోతిలక్ష్మి.

కమల్ లిబర్టీ మనోహర్

హైదరాబాదు బషీర్ బాగ్ సికిందరాబాద్

నేడు రేపు 4 ఆటలు: 12-00, 2-30, 6-30, 9-30

నేడు, రేపు 4 ఆటలు: 11-30, 2-30, 6-30, 9-30

అడ్వాన్సు బుకింగ్ కమల్ లో ఆటల సమయాలలో గలదు.

సరోజ్-వరంగల్ పూర్ణా రిలీజ్

10వ సంయుక్త వారం!

మానవునిలోని అంతర్గత భావాల నద్భుతంగా చిత్రీకరించిన అత్యుత్తమ చిత్రం

పి. ఎస్. వి. ఫిలిమ్స్ వారి

ఆద్మీ (ఈస్ట్ మన్ కలర్)

దిలీప్ కుమార్, వహీదారెహమాన్, మనోజ్ కుమార్, సిమ్మి, మోహన్ ఛోటీ, ఉల్హాస్, ఆగా, ప్రాణ్

దర్శకత్వం: ఎ భీమ్ సింగ్ సంగీతం: నౌషాద్

ప్యాలెస్-హైదరాబాద్ ప్యారడైజ్-సికిందరాబాద్

ఆటల సమయాలు: 3-00, 6-15, 9-30

అప్సర-ఔరంగాబాద్ తీరందాజ్-గుల్బర్గా శారద-బీదర్

— విజయ రిలీజ్



శుక్రవారం ఏప్రిల్ 19వ తేదీన ఉదయం 11-30 కు విడుదల

ఎ. వి. ఎమ్. వారి

దో కలియా(

నటీనటులు: బిశ్వజిత్, మాలాసిన్హా, ఓంప్రకాశ్, మెహమూద్, గీతాంజలి



AVM's DO KALIYAN

director KRISHNAN PANJU music RAVI lyrics SAHIR

దిల్ షాద్ ఆశా అజంతా

హైదరాబాద్ హైదరాబాద్ సికిందరాబాద్

శుక్ర, శని, ఆదివారాలలో 4 ఆటలు: 11-30, 3-00, 6-15, 9-20

సోమవారం 15 వ తేదీ నుంచి రోజు ఉదయం 11 గంటల మొదలు 1-00 గంట వరకు అడ్వాన్సు బుకింగు గలదు

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్